# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 188, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 18 - సెప్టెంబర్ - 2024


## మహమ్మారి క్యాన్సర్‌కు ఎట్టకేలకు మందు కనుగొన్నారు!

వ్యాక్సిన్ క్యాన్సర్ అధ్యయనం మరియు పరిశోధనలో కొత్త మైలురాయిని సృష్టించింది

ప్రస్తుతం కనుగొన్న వ్యాక్సిన్ పేరు యంఆర్‌యన్ఎ-4359

క్యాన్సర్ కణితులు పెరుగుతున్న 8 మంది రోగులపై పరీక్షించారు



2

## మందుబాబులకు గుడ్ న్యూస్..
## అక్టోబర్ 1 నుంచే కొత్త మద్యం విధానం అమలు

కొత్త మద్యం పాలసీని కేబినెట్ ఎదుట ప్రవేశ పెట్టబోతున్నట్లు ప్రకటించారు

తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తాం' అని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది

పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం పలు సూచనలు



2

## ఈనెల 18న 'యన్‌పిఎస్ వాత్సల్య' స్కీమ్ ప్రారంభం..

కేంద్రం పిల్లలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రకటించింది

ఆడపిల్లలు పుట్టారని బాధపడే తల్లిదండ్రులకు మహాలక్ష్మి పుట్టిందనుకునేలా చేస్తుంది ఈ స్కీమ్

టైర్-1 ప్రాథమిక పింఛను అకౌంట్, ఇందులో చేరినపపుడు విత్ డ్రాలపై పరిమితులు ఉంటాయి



2

ఢిల్లీ : ఏ తల్లిదండ్రులైన తమ పిల్లల భవిష్యత్ బాగుం డాలని కోరుకుంటారు. పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని భావిస్తుంటారు. అందుకోసం తల్లిదండ్రులు కష్టపడుతూ పిల్లల భవిష్యత్తుకు మిగతా..2లో

## పేదలకు గుడ్ న్యూస్..
## డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన



2లో

దళితబంధు రెండో విడత లబ్ధిదారులు 847 కుటుంబాలకు

ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించింది

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి

హైదరాబాద్ : ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల్లో భాగంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఈ ఏడాది నేరుగా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు మిగతా..2లో


# ఇటు చంద్రబాబు - అటు మోడీ...
# వీరి రికార్డులు అన్‌స్టాపబుల్....!

## ఇద్దరూ విజనరీ లీడర్లే

- మోడీకి మాత్రం విధిలేని పరిస్థితిలో బీజేపీ నుంచి ప్రధాని ఆఫర్ వచ్చింది
- ఏపీలో టీడీపీ వస్తుందో రాదో అని అనుకున్న సమయంలోచంద్రబాబు విశ్వరూపం ప్రదర్శించారు
- 1995-96 మధ్య ఒక అనూహ్యమైన పరిస్థితిలో ముఖ్యమంత్రి అయ్యారు



అమరావతి :ఇద్దరిదీ దాదాపు ఒకే వయసు. కాకపోతే కొన్ని నెలలు తేడా..! ఇద్దరూ రాజకీయంగా అనేక మెట్లు ఎక్కిన వారే. అనేక ఇబ్బందులు ఎదిరించిన వారే. అంతేకాదు.. ఇద్దరూ సమస్యలను సవాళ్లుగా తీసుకుని ముందుకు సాగిన వారే. వారే.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ. వీరిద్దరూ అనితర సాధ్యులు ! దేశ రాజకీయ చిత్ర పటంలో ఇద్దరు మిగతా..2లో



2

## వరుస రైలు ప్రమాదాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- రైలు ప్రమాదాల వెనుక కుట్రలు దాగి ఉంటే వెలికి తీస్తామని వ్యాఖ్య
- ఎలాంటి కుట్రలు అయినా ఎక్కువ రోజులు దాగి ఉండవన్న అమిత్ షా
- ప్రమాదాల మూల కారణాలపై దర్యాప్తు చేస్తామన్న అమిత్ షా

ఢిల్లీ : వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాలపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

# నేను ఫామ్ హౌస్ సీఎంను కాను: రేవంత్ రెడ్డి

ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం

కేసీఆర్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్న రేవంత్ రెడ్డి

ప్రతి ఏటా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించాం

తాను పనిచేసే సీఎంనని వ్యాఖ్య

హైదరాబాద్ : రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత తెలంగాణ ప్రజలదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానమని చెప్పారు. విలీనం, విమోచనం అంటూ స్వప్ర యోజనాల కోసం యత్నించడం సరికాదని అన్నారు. నియంత నుంచి తెలంగా ణకు విముక్తి కలిగిస్తామని ఆనాడు భరోసా ఇచ్చామని... పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం తరపున పబ్లిక్ గార్డెన్స్ లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పాలన పారదర్శకంగా ఉండాలని కోరుకుంటున్నామని సీఎం తెలిపారు.



2లో



2లో

## మోదీకి చంద్రబాబు, రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

మంగళవారం ప్రధాని మోదీ పుట్టినరోజు

మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతూనే ఉంటుందన్న చంద్రబాబు

దేశాన్ని పురోగతి దిశగా నడిపించే మనోబలాన్ని మోదీకి భగవంతుడు ఇవ్వాలన్న రేవంత్

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగు రాష్ట్రాల మిగతా..2లో

# సీఎం రాష్ట్రానికి మేలు చేస్తున్నాడా.. కీడు చేస్తున్నాడా..?



- మెదక్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో
- ప్రజా పాలన లో రాష్ట్రం అప్పుల పాలైందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం
- బాధ్యతాయుత, రాజ్యాంగ పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పని చేయాలి
- దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందంటూ ప్రచారం చేయడం సీఎంగా తగునా, ఇది పాపం కదా అని నిలదీశారు

హైదరాబాద్ : రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దివాళా తీసేలా మిగతా..2లో

# తెలంగాణ రాజకీయాల్లో అరుదైన ఘటన..
# ఒకే వేదికను పంచుకోనున్న రేవంత్, కేటీఆర్!

అలాంటి అరుదైన సంఘటనను ఈ నెల 21న హైదరాబాద్‌లో చూడబోతున్నాం

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు కేటీఆర్‌కూ ఆహ్వానం పంపించారు



2లో

హైదరాబాద్ : రాజకీయాల్లో ఒక్కోసారి వింత సంఘటనలు చోటుచేసుకుంటుంటాయి. ఎవరెవరు ఎప్పుడు ఏ వేదికను పంచుకోవాల్సి వస్తుందో కూడా ఊహించలేం. అలాంటి అరుదైన సంఘటనను ఈ నెల 21న హైదరాబాద్‌లో చూడబోతున్నాం.

## అది చంద్రబాబుకే సాధ్యమయింది : రామ్మోహన్ నాయుడు



10 రోజుల్లోనే విజయవాడలో సాధారణ పరిస్థితి తీసుకొచ్చారన్న రామ్మోహన్ నాయుడు

చంద్రబాబు సీఎం కావడం ఏపీ ప్రజల అదృష్టమని వ్యాఖ్య

వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలని హితవు

అమరావతి : విజయవాడలో భారీ వరదలు వచ్చాక పది రోజుల్లోనే మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమయిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## వైద్యుల డిమాండ్లకు తలొగ్గిన మమతా బెనర్జీ..
### కోల్‌కతా టాప్ కాప్ తొలగింపు..



- ఆరు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో డాక్టర్ల డిమాండ్లకు సీఎం తలొగ్గారు
- కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ని తొలగించేందుకు సీఎం ఓకే చెప్పారు
- నిరసన తెలిపే వైద్యులపై ఎలాంటి శిక్షార్హత చర్యల్ని తీసుకోబోమని బెంగాల్ సీఎం

# మహమ్మారి క్యాన్సర్‌కు ఎట్టకేలకు మందు కనుగొన్నారు!

ఢిల్లీ: క్యాన్సర్ వ్యాధికి మందు కనిపెట్టేందుకు పగలు రాత్రి శ్రమిస్తోంది. ఇప్పుడు మోడరన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ క్యాన్సర్‌కు కొత్త వ్యాక్సిన్‌ను కనుగొంది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్ అధ్యయనం మరియు పరిశోధనలో కొత్త మైలురాయిని సృష్టించింది. మోడరన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ రోగులకు కొత్త ఆశలు కల్పించింది. కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో ఉపయోగించిన అదే యంఆర్‌యన్ఎ టెక్నాలజీని ఉపయోగించి ఈ వ్యాక్సిన్‌ను తయారు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కనుగొన్న వ్యాక్సిన్ పేరు యంఆర్‌యన్ఎ-4359. కరోనా వ్యాక్సిన్ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలను ప్రమాదం నుండి వేరు చేస్తుంది. ఇదే విధమైన వ్యాక్సిన్ మోడల్ ఇప్పుడు క్యాన్సర్ వ్యాక్సిన్ అభివృద్ధికి విస్తరించబడింది. ప్రారంభ దశ క్లినికల్ ట్రయల్‌లో, ఈ వ్యాక్సిన్‌ను పెద్ద కణితులు ఉన్న 19 మంది రోగులకు మరియు క్యాన్సర్ కణితులు పెరుగుతున్న 8 మంది రోగులపై పరీక్షించారు. డా. దేబాషి యొక్క సర్కేర్ వ్యాక్సిన్ ట్రయల్ యొక్క ప్రధాన పరిశోధకుడి ప్రకారం, అధునాతన క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన ఆయుధం. చాలా ఆశతో, ఒక కొత్త అధ్యయనం ఎటువంటి దుష్ప్రభావాలు లేని అంటువ్యాధి క్యాన్సర్‌కు నివారణకు దారితీసింది. రానున్న కాలంలో క్యాన్సర్‌కు ఇది విజయవంతమైన చికిత్సగా నిలుస్తుందన్నారు.

# మందుబాబులకు గుడ్ న్యూస్.. అక్టోబర్ 1 నుంచే కొత్త మద్యం విధానం అమలు

అమరావతి : నూతన మద్యం పాలసీ పై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తో సచివాలయం వేదికగా మంత్రివర్గ ఉప సంఘం భేటీ అయింది. ఈ నేపథ్యంలో వారు కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం కొత్త మద్యం పాలసీని కేబినెట్ ఎదుట ప్రవేశ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం విధానం తీసుకొచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. '6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం.. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు ఇస్తాం.. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారు.. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారు.. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తాం' అని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

# ఈనెల 18న 'యన్‌పిఎస్ వాత్సల్య' స్కీమ్ ప్రారంభం..

మొదటి పేజి తరువాయి

బంగారు బాటలు వేస్తుంటారు. ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటుంటారు. వాళ్లు ప్రయోజకులుగా ఎదిగిన రోజు పేరెంట్స్ ఆనందాలకు హద్దే ఉండదు. అంతలా సంబరపడిపోతుంటారు. పిల్లలకు మంచి విద్యను అందిస్తుంటారు, ఆస్తిపాస్తులు కూడా కూడబెడుతుంటారు. కొందరు తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్తు కోసం పలు పథకాల్లో ఇన్వెస్ట్ కూడా చేస్తుంటారు. ఆడపిల్లల చదువులకు, పెళ్లి ఖర్చులకు భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ముందుగానే పెట్టుబడులు పెడుతుంటారు. మరి మీరు కూడా మీ పిల్లల ఫ్యూచర్ కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం పిల్లల కోసం ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ ను తీసుకొచ్చింది. ఇందులో చేరితే భారీ ప్రయోజనాలను అందుకోవచ్చు. ఈ పథకాన్ని ఈ నెల 18న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించనున్నారు. మరి ఈ స్కీమ్ లో చేరేందుకు పిల్లల వయసు ఎంత ఉండాలి? బెనిఫిట్స్ ఏంటి? ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకోసం అద్భుతమైన పథకాలను ప్రవేశపెడుతున్నది. ముఖ్యంగా ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ ను తీసుకొచ్చి మంచి రాబడిని అందిస్తున్నది. ఆడపిల్లలు పుట్టారని బాధపడే తల్లిదండ్రులకు మహాలక్ష్మి పుట్టిందనుకునేలా చేస్తుంది ఈ స్కీమ్. ఇప్పుడు అమ్మాయిల కోసం ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ ను తీసుకొచ్చింది. ఈ ఏడాది పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్రం పిల్లలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రకటించింది. పిల్లల ఫ్యూచర్ కోసం దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేయాలనుకునే తల్లిదండ్రులకు ఇది బెస్ట్ స్కీమ్ అంటున్నారు నిపుణులు. ఇప్పుడు ఈ పథకాన్ని సెప్టెంబర్ 18, 2024 రోజున ప్రారంభించనున్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పథకాన్ని లాంచ్ చేసిన తర్వాత విధి విధానాలు వెల్లడించనున్నారు. ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ లో 18 ఏళ్లలోపు బాలబాలికల పేరిట ఖాతా తెరవొచ్చు. తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు వారి పిల్లలపేరిట అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. పిల్లలు మేజర్లు అయ్యాక ఆ ఖాతాలను సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా మారుస్తారు. నేషనల్ పెన్షన్ స్కీమ్ ను మరింత విస్తరించేందుకు ఎన్ పీఎస్ వాత్సల్య పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా కాంపౌండింగ్ ప్రయోజనాన్ని పొందవచ్చు. అంటే వడ్డీపైన వడ్డీ లభిస్తుంది. మైనర్లుగా ఉన్నప్పుడే ఈ ఖాతా తీసుకోవడం వల్ల రిటైర్ మెంట్ నాటికి పెద్ద మొత్తంలో డబ్బు చేతికి అందుతుంది. సాధారణంగా ఎన్‌పీఎస్ స్కీమ్‌లో టైర్ 1, టైర్ 2 అనే రెండు ఖాతాలు ఉంటాయి. టైర్-1 ప్రాథమిక పింఛను అకౌంట్, ఇందులో చేరినపపుడు విత్ డ్రాలపై పరిమితులు ఉంటాయి. ఇక టైర్-2 అనేది స్వచ్ఛంద పొదుపు పథకం. రిటైర్మెంట్ తర్వాత అంటే 60 ఏళ్లు వచ్చాక ఎన్‌పీఎస్ నిధిలో 60 శాతం డబ్బులు ఒకేసారి తీసుకోవచ్చు. మిగిలిన 40 శాతంతో యాన్యుటీ పథకాలు కొనుగోలు చేయాలి. దీని ద్వారా నెల నెలా చేతికి పెన్షన్ వస్తుంది. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీసీడీ (1బీ) ద్వారా రూ.50 వేల వరకు పన్ను మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఇది సెక్షన్ 80సీ కింద రూ.1,50,000లకు అదనం. అంటే ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొందవచ్చు.

# మోదీకి చంద్రబాబు,రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. "గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోదీ గారికి జన్మదిన శుభాకాంక్షలు. దేశ సేవ చేసేందుకు ఆయనకు మంచి ఆరోగ్యాన్ని, సంపూర్ణ జీవితాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. మోదీ విజనరీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. "గౌరవనీయులైన ప్రధాని మోదీ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మన దేశాన్ని పురోగతి దిశగా నడిపించేలా ఆయనకు మనోబలాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని రేవంత్ ట్వీట్ చేశారు.

# వరుస రైలు ప్రమాదాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ రైలు ప్రమాదాల వెనుక ఏవైనా కుట్రలు, కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామన్నారు. ప్రభుత్వ పనితీరుపై ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏ విషయంలోనైనా ఎలాంటి కుట్రలైనా ఉంటే ఎక్కువ రోజులు దాగి ఉండవన్నారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్ వర్క్ పరిరక్షణకు తమ ప్రభుత్వం అతి త్వరలో కీలక చర్యలు తీసుకోనుందన్నారు. రైల్వే భద్రత విషయమై మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చించినట్లు తెలిపారు. రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూల కారణాలపై దర్యాప్తు చేస్తామన్నారు. కారణం ఏదైనా ప్రభుత్వం వీటిపై దృష్టి సారిస్తోందన్నారు. ఇది కుట్ర అయితే ఎక్కువ కాలం కొనసాగదని స్పష్టం చేశారు. లోపాలు ఉంటే మాత్రం సరి చేస్తామని తెలిపారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయని ప్రతిపక్షం ఆరోపిస్తోందని, కానీ అవన్నీ చిన్న ఘటనలే అని స్పష్టం చేశారు. ఈ వంద రోజుల్లో ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేశామన్నారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందన్నారు. కాగా, కొన్నిరోజులుగా దుండగులు రైల్వే పట్టాలపై ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుపరాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి అంశాలపై అమిత్ షా స్పందించారు.

# అది చంద్రబాబుకే సాధ్యమయింది : రామ్మోహన్ నాయుడు

మొదటి పేజి తరువాయి



ఇది తాను మాత్రమే చెప్పడం లేదని... వరదల వల్ల ఇబ్బంది పడిన ఏ ఒక్కరిని అడిగినా చెపుతారని అన్నారు. సీఎం హోదాలో ఉండి కూడా ఒక సామాన్యుడిలా ఇంటింటికీ వెళ్లి అందరినీ కలిసి వారిలో భరోసాను కల్పించారని చెప్పారు. 74 ఏళ్ల వయసులో కూడా కష్టపడే మనస్తత్వం ఉన్న చంద్రబాబు సీఎంగా దొరకడం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. రాష్ట్రం కోసం చంద్రబాబు ఇంతగా కష్టపడుతుంటే... వైసీపీ రాజకీయాలు చేస్తోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వాళ్లు ఏం చేసినా ప్రజలు పట్టించుకోవడం లేదని.. అందుకే సహించలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలని... లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు.

# ఇటు చంద్రబాబు - అటు మోడీ.. వీరి రికార్డులు అన్‌స్టాపబుల్...!

మొదటి పేజి తరువాయి

నాయకులు ఈ తరహా రాజకీయాలు చేసిన చరిత్ర వీరితోనే ప్రారంభ మవుతుందనడంలో సందేహం లేదు. వీరితోనే ముగిసినా ఆశ్చర్యం లేదు. మంగళవారం (సెప్టెంబరు 17) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 74వ పుట్టిన రోజు. ఈ సందర్భంగా దేశం మొ త్తం మోడీ స్మరణలో మునిగిపోయింది. అయితే.. ఇదే వయసున్న ఏపీ సీఎం చంద్రబాబు పేరు కూడా ఈ రోజు యాదృచ్ఛికంగా జాతీయ మీడియాలో ప్రముఖంగా వచ్చింది. దీనికి కారణంగా గుజరాత్‌లో జరుగు తున్న పునరుత్పాదక ఇంధన వనరుల సమ్మేళనంలో సోమవారం సీఎం చంద్రబాబు చేసిన అద్భుత ప్రసంగమే. ఈ ప్రసంగాన్ని యథాతథంగా గుజరాత్ సహా జాతీయ మీడియా ప్రచురించింది. అయితే.. ఇటు ప్రధాని.. అటు సీఎంల జోష్ నేపథ్యంలో ఇరు వురునేతల అభిమానులు కూడా.. వారి రాజకీయ ప్రస్థానాలను స్మరించుకుంటున్నారు. మోడీ విషయానికి వస్తే.. అనేక ఇబ్బందులు .. అనే మరకలు.. మచ్చలను దాటుకుని 2000-2001 మధ్య గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు. చంద్రబాబు విషయానికి వస్తే.. 1995-96 మధ్య ఒక అనూహ్యమైన పరిస్థి తిలో ముఖ్యమంత్రి అయ్యారు. చంద్రబాబు వరుసగా రెండు సార్లు అధికారంలోకి వస్తే.. మూడు సార్లు మోడీ సీఎం అయ్యారు. ఈ క్రమంలో చంద్రబాబుకు ఒకదఫా ప్రదాని అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ, ఆయనే వదులుకు న్న విషయం తెలిసిందే. మోడీకి మాత్రం విధిలేని పరిస్థితిలో బీజేపీ నుంచి ప్రధాని ఆఫర్ వచ్చింది. రెండుమూడు నెలల తర్వాత మార్చేయాలని అనుకున్న బీజేపీ అగ్రనాయకత్వం మూడు దఫాలుగా ఆయననే కొనసాగించింది. ఇక, ఏపీలో టీడీపీ వస్తుందో రాదో అని అనుకున్న



సమయంలోచంద్రబాబు విశ్వరూపం ప్రదర్శించారు. ఫలితంగా టీడీపీ గెలుపు గుర్రం ఎక్కింది. ఇలా.. కొన్ని సారూపత్యలు ఉన్నాయి. ఇక, ఇద్దరూ విజనరీ లీడర్లే కావడం గమనార్హం. ఇద్దరూ భవిష్యత్ దార్శనికులే కావడం మరింత విశేషం. సో.. ఇటు చంద్రబాబు-అటు మోడీ.. వీరి రికార్డులు అనితర సాధ్యం!!

# సీఎం రాష్ట్రానికి మేలు చేస్తు న్నాడా.. కీడు చేస్తున్నాడా..?

మొదటి పేజి తరువాయి

అప్పులు చేసిందంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ ను మించేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్ అయ్యారు. మెదక్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజా పాలన లో రాష్ట్రం అప్పుల పాలైందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి రాష్ట్రానికి మేలు చేస్తున్నాడా కీడు చేస్తున్నాడా అనేది అర్థం కావడం లేదన్నారు. బాధ్య తాయుత, రాజ్యాంగ పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలే పర మావధిగా పని చేయాలి అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో పాటుపడాలి అంటే చిల్లర మల్లర రాజకీయ మాటలతో సాధ్యం కాదని హితవు చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కు కూడా ఇలాంటి వ్యాఖ్యలు మంచి కావన్నారు. అబద్దాల పునాదుల పై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 వ ఆర్థిక సంఘం ముందు మళ్ళీ అవే అబద్ధాలను వల్లే వేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టులాడుతుందని స్వయంగా సీఎం పదే పదే మాట్లాడడం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమేనన్నారు. రాష్ట్రం రూ. 6.85 లక్షల కోట్ల అప్పుదన్న తప్పడు ప్రచారాన్ని ఇంకెన్నాళ్ళు చేస్తారని ప్రశ్నించారు. పబ్లిక్ మీటింగ్, ప్రచార సభల్లో, 16 వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజా పాలన దినోత్సవం వేదిక కూడా అబద్ధాలు మాట్లాడారని అన్నారు. 9 ఏళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధనం పెట్టుబడి సంక్షేమం కోసం చేసిన అప్పురూ. 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ సాక్షిగా చెప్పమని తెలిపారు. తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి ఎన్ని ఆస్తులు సృష్టించచమో, ఎంత సంపద సృష్టించామో లెక్కాలతో సహా చెప్పమని అన్నారు. అయినా రూ. 6.85 లక్షల కోట్లు అప్పు అంటూ, దివాళా తీసిందని రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందంటూ ప్రచారం చేయడం సీఎంగా తగునా, ఇది పాపం కదా




అని నిలదీశారు. తొమ్మిదేళ్ళ పాలనలో దేశంలోనే తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో రాష్ట్రం నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. స్థూల ఉత్పత్తి లో రాష్ట్రం 160 శాతం బీఆర్ఎస్ పాలనలో పెరిగిందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసి బావి తరాలకు శిక్ష వేస్తారా అని ప్రశ్నించారు. అబద్ధపు పునాదుల పై అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. పక్కా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల పెన్షన్ అందజేశారని, కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరు గ్యారంటీ లు, రెండు లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. అభివృద్ధి చేయలేక చేతకాని తనాన్ని బీఆర్ఎస్ పై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి, ప్రజల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. అమరుల స్థూపం వద్ద తెలంగాణ ద్రోహులే ఉన్నారని, అమర వీరుల ఆత్మ ఘోషిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో మతకలహాలు అరికట్టడం లో విఫలం...

పది నెలల పాలనలో శాంతి భద్రతలు రాష్ట్రం లో పూర్తిగా లోపించాయని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో 1900 అత్యాచారాలు, 206 హత్యలు జరిగాయని, వాటిని అరికట్టడంలో శ్రద్ధ పెట్టని ప్రభుత్వం ప్రతిపక్షాల పై కేసులు, ఇళ్ల పై, ఎమ్మెల్యేల పై దాడులు చేయిస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ ను గాలికొదిలేసి పగ, ప్రతీకారాలు తీర్చుకుంటుందన్నారు. మైనార్టీలకు, మహిళలకు భద్రత లేకుండా పోయిందని, ఎస్సీ, ఎస్టీ లకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే మత విద్వేషాలు జరిగాయి. మెదక్, జైనూర్, వనపర్తి, దౌల్తాబాద్, చెంగిచెర్ల, నిజామాబాద్ రేవ్ పూర్ ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయని అన్నారు. ఇప్పటివరకు సీఎం సమీక్ష చేయలేదని, బాధితులకు పరిహారం కూడా ఇవ్వడం లేదన్నారు. మోయినా బాద్ లో ఓ మజీద్ ను రియల్ మాఫియా కూల్చిందని, తొమ్మిది నెలల్లో ఎన్నో ఘటనలు జరిగాయని ఆరోపించారు. మత విద్వేషాలు మెదక్ లో 20, 30 ఏళ్లలో ఎప్పుడు జరుగలేదని, ప్రెస్ మీటింగ్ ఎందుకు పెట్టడం లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. హిందూ, ముస్లిం ఆస్తులు దెబ్బ తిన్నాయని, బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మత కలహాలు జరిగితే రాష్ట్ర అభివృద్ధి కుంటు పడుతుందని, సంఘటనలు జరిగిన ప్రాంతాల్లో పోలీసుల పై చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మధుసూదన్ రావు, అంకిరెడ్డి కృష్ణా రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్ లు ఉన్నారు.

# నేను ఫామ్ హౌస్ సీఎంను కాను: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రతి ఏటా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. గత పదేళ్లగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి వెళు తుంటే... తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మన రాష్ట్రానికి రావాల్సిన వాటి కోసం ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లడానికైనా తాను సిద్ధమని అన్నారు. తాను ఫామ్ హౌస్ సీఎం కాదని... పనిచేసే సీఎంనని చెప్పారు. "తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఆ పిడికిలి పోరాటానికి సంకేతం. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం అందులో ఇమిడి ఉంది. ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17ను కొందరు వివాదాస్పదం చేయడం మంచిది కాదు. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణ యం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయి గా పాలన ఉంటుంది. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే మా కార్యాచరణ" అని సీఎం చెప్పారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా, సంక్షిప్త నామాన్ని టీజీగా మార్చడం, సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ, గద్దర్ పేరిట అవార్డులు, మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును ఖరారు చేయడం వంటి తెలం గాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి చేపట్టిన అనేక చర్యలను ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు.

# పేదలకు గుడ్ న్యూస్.. డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

జమ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మంగళవారం మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో దళితబంధు రెండో విడత లబ్ధిదారులు 847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32 వేల 620 రూపాయల మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రకటనను వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరమ పవిత్రమని, వీటిని గౌరవించే ప్రతి ఒక్కరు ప్రజాప్రభుత్వం ప్రకటించిన సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా స్వాగతించి గౌరవించాలన్నారు.

**త్వరలో ఇందిరమ్మ ఇండ్లు..**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఆరు లక్షల రూపాయలు ఇతర లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అందిస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం సాగు ద్వారా రైతులు చేసే ఆహార ఉత్పత్తులను విక్రయించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి కొనుగోలు దారులతో నేరుగా రైతులకు ఒప్పందం చేయిస్తుందని వెల్లడించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తాం ముందున్నారు. మధిర నియోజకవర్గం లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చే స్వయం సహాయక సంఘాల మహిళలకు సంపూర్ణ సహకారం అందిస్తానని వెల్లడించారు. గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు, కల్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికుల గౌరవ వేతనం, హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలను ప్రజా ప్రభుత్వం క్లియర్ చేసిందని వెల్లడించారు.

మధిర ప్రజలు తలెత్తుకునే విధంగా పరిపాలన చేస్తా

తనకు ఓట్లు వేసి గెలిపించిన మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకునే విధంగా మీ శాసనసభ్యుడిగా ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం అంకితభావంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడానికి సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడం కోసమే పని చేస్తానని చెప్పారు. దళితబంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని,. బెదిరించి తీసుకువెళ్లడం నేరమని గుర్తు చేశారు. లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా యంత్రాంగం పై ఉందన్నారు.

# వైద్యుల డిమాండ్లకు తలొగ్గిన మమతా బెనర్జీ.. కోల్‌కతా టాప్ కాప్ తొలగింపు..

ఢిల్లీ :కోల్‌కతా ట్రైనీ వైద్యురాలి అత్యాచారం, హత్య సంఘటన తర్వాత యావత్ దేశంలో నిరసన, ఆందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికీ బెంగాల్ వ్యాప్తంగా డాక్టర్లు నిరసన తెలు పుతూనే ఉన్నారు. ఇదిలా ఉంటే, సోమవారం డాక్టర్ల తో ముఖ్య మంత్రి మమతా బెనర్జీ సమావేశం విజయ వంత మైంది. ఆరు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో డాక్టర్ల డిమాండ్లకు సీఎం తలొగ్గారు. వైద్యులు చేసిన నాలుగు డిమాండ్లలో ప్రభుత్వం ఆమోదించింది. అత్యాచారం-హత్య కేసు విచారణను ఇప్పటికే సీబీఐ చేపట్టింది. ఇది కూడా డిమాండ్లలో ఉంది. కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ని తొలగించేందుకు సీఎం ఓకే చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు నిరసన చేపడుతామని వైద్యులు వెల్లడించారు. కోల్‌కతా కమిషనర్‌తో పాటు ఆరోగ్య శాఖలో ఇద్దరు ఉన్నతాధికారుల్ని కూడా తొలగించనున్నట్లు తెలుస్తోంది. జూనియర్ వైద్యుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ రాజీనామాకు సిద్ధమని సమావేశంలో చెప్పారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు వినీత్ కొత్త సీపీకి బాధ్యతలు అప్పగిస్తారు" అని మమతా బెనర్జీ తెలిపారు. వైద్యులు ప్రతిపాదించిన 5 డిమాండ్లకు సీఎం అంగీకరించినట్లు తెలిసింది. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్ల డిమాండ్లను చీఫ్ సెక్రటరీ నేతృత్వంలోని కమిటీ పరిశీలిస్తుందని ఆమె తెలిపారు. నిరసన తెలిపే వైద్యులపై ఎలాంటి శిక్షార్హత చర్యల్ని తీసుకోబోమని మమతా బెనర్జీ చెప్పారు.

# తెలంగాణ రాజకీయాల్లో అరుదైన ఘటన.. ఒకే వేదికను పంచుకోనున్న రేవంత్, కేటీఆర్!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. దాంతో ప్రతీ విషయంలోనూ స్పందిస్తోంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, ప్రజా సమస్యలపై నిత్యం రేవంత్‌ను, ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్నారు. ముఖ్యంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వీరిద్దరూ సమయం దొరికిందంటే చాలు ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలు చేసుకుంటూనే ఉంటారు. నిత్యం ఒకరిమీద మరొకరు ఫైర్ అయ్యే.. ఈ ఇద్దరు ఈ నెల 21న ఒకే వేదికను పంచుకోబోతున్నట్లు తెలుస్తోంది. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. దీంతో ఆయన సంస్మరణ సభను ఈ నెల 21న హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు కేటీఆర్‌కూ ఆహ్వానం పంపించారు. వారు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు.

# ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్

ఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. కాబోయే ముఖ్యమంత్రి అతిశీ, ఇతర కేబినెట్ మంత్రులతో కలిసి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి చేరుకున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు ఆయన తన రాజీనామా పత్రాన్ని అందించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నూతన శాసన సభా పక్ష



నేతగా అతిశీ ఎంపికైనట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో ఢిల్లీ నూతన సీఎంగా అతిశీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఢిల్లీ ప్రయోజనాల దృష్ట్యా జైల్లో ఉన్నప్పుడు రాజీనామా చేయవద్దని కేజ్రీవాల్ భావించారని, అందుకే ఆయన బయటకు వచ్చాక రాజీనామా చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ వెల్లడించారు. జైలు నుంచి బయటకు వచ్చాక ఢిల్లీ ప్రజల ముందు తన నిజాయతీని నిరూపించుకోవాలనే ఉద్దేశంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. కేజ్రీవాల్ ప్రజాకోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నారు. ప్రజలు అతనిని మరోసారి సీఎంగా ఎన్నుకునే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగబోరన్నారు.

# 87వార్డులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):గాజువాక నియోజకవర్గం.87వ వార్డ్ పరిధి వడ్లపూడి లో ఉన్న మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని. ఇవి ఎక్కువగా పిల్లల శరీరంలో వుంటాయని, వీటి నివారణ కోసం వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ టీ. శివయ్య మాట్లాడుతూ నూలిపురుగులు మనుషుల ప్రేగుల యొక్క గోడలకు అంటుకొని ఉంటాయని ఇవి మనిషి తీసుకున్న ఆహారంలోని మొత్తం శక్తిని పోషకాలను తీసుకోవడం వలన మానవుల్లోని జీవక్రియలను ఆటంకం కలుగుతుందని, ఆల్బెండాజోల్ మాత్రను వాడితే నూలిపురుగుల నుండి కలిగే వ్యాధుల నుంచి మనం బయటపడవచ్చు అని అన్నారు.ఈ రోజు ఎంపీపీ స్కూల్, వడ్లపూడి నందు జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవ కార్యక్రమమును ను గౌరవనీయులైన కార్పొరేటర్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, పి హెచ్ సి. వైద్యాధికారి డి ఆర్. టీ. శివయ్య, ఎన్. బాబీ ఎంపీ హెచ్వో, ఎల్. అప్పలస్వామి, డిపిఎమ్ఓ , జి.కొండమ్మ పి హెచ్ ఎన్ , వై. గోపి, హెల్త్ సూపర్వైజర్, వైద్య సిబ్బంది, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



# ఘనంగా 87వ వార్డులో విశ్వకర్మ జయంతి వేడుకలు

## ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):గాజువాక నియోజకవర్గం. వడ్లపూడి.87వ వార్డ్ లో



విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి రోజున భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పూజలు సాధారణంగా కర్మాగారాలు, కార్యాలయాలు మరియు దుకాణాలలో నిర్వహిస్తారు. పనిచేసే ప్రదేశాలు అందమైన పూలతో అలంకరిస్తారు. ఈ పవిత్రమైన రోజు విశ్వకర్మను, ఆయన వాహనం ఏనుగును పూజిస్తారు. విశ్వకర్మ విగ్రహాన్ని కూడా అందంగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు. పూజల అనంతరం ప్రసాదం కూడా పంపిణీ చేస్తారు. ఈ పవిత్రమైన రోజు పూజ తర్వాత కార్యాలయాలను మూసివేస్తారు అని అన్నారు.ఇంతటి మహోన్నతమైన కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు కమిటీ వారిని నా ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు,బొడ్డా సన్యాసి, పావడ రమణమూర్తి,కణితి నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం వారు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా.....

## శుభదిన్ భోజన్ కార్యక్రమంలో స్వీట్లు పండ్లు పంపిణీ

వరదయ్య పాలెం, (శుభోదయం న్యూస్ ):తిరుపతి జిల్లా,సత్య వేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం, ఇందిరానగర్ పంచాయితీ ఎంపీపీ పాఠశాలనందు నరేంద్ర మోడి జన్మదిన సందర్భంగా, శుభదిన్ భోజన కార్యక్రమంలో స్వీట్లు,పండ్లు పంపిణీ చేసిన నరేంద్ర మోడీ అభిమాని బిజెపి నేత గుత్తి త్యాగరాజు,స్వీట్స్ మురళి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,ఉపాధ్యాయులు శ్యాంసుందర్,మధ్యాహ్నం భోజనం కార్యకర్త పశ్చిమ్మ తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛత హై కార్యక్రమంపై అవగాహన

సిద్ధవటం, సెప్టెంబర్17, (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన సిద్దోటం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే మంగళవారం స్వచ్ఛత హై కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్, బ్రాహ్మణ వీధి దిగువ పేట నందు విద్యార్థులచే స్వచ్ఛత హై కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు తహసిల్దార్ మురాద్వావలీ హెడ్మాస్టర్ శ్రీరాములు పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి డిజిటల్ అసిస్టెంట్ డేవిడ్ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే సెప్టెంబర్ నెల నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుందని గ్రామాన్ని ప్రతి ఒక్కరూ శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులచే పురవీధుల్లో ర్యాలీ నిర్వహించామని ప్రతి గ్రామం పచ్చదనంతో ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని స్వచ్ఛత హై కార్యక్రమం నిర్వహించాలని మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.






# శ్రీసిటీ పోలీసులచే..




వరదయ్య పాలెం, (శుభోదయం న్యూస్ ):శ్రీసిటీ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక వెర్మీరిన్ పరిశ్రమ ఆవరణలో కార్మికుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, స్నాచింగ్ ఇతరత్రా నేరాల గురించి కార్మికులకు అవగాహన కల్పించి, నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు, సిఐ బి.వి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఉద్యోగాలు, లోన్లు, లాటరీల పేరిట మోసపూరిత ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను పలు రకాలుగా ప్రలోభ పెడుతూ, భయ పెడుతూ వారి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు తస్కరిస్తున్నారని తెలిపారు. ఈ నేరాల బారిన పడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా తెలియని వ్యక్తులు, నెంబర్లు నుంచి వచ్చే మెస్సేజులు, లింకులకు స్పందిచవద్దని సూచించారు. వాటిని వెంటనే తొలగించాలన్నారు. భయపెడుతూ ఫోన్లు వస్తే ఏమాత్రం ఆందోళనకు గురికాకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే, హెల్మెట్ వాడడం వల్ల కనీసం ప్రాణాలైనా రక్షించుకునే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడడం, మద్యం సేవించివుండడం నేరంగా పరిగణించబడుతుందన్నారు. పట్టుబడితే జరిమానా విధిస్తామన్నారు. రోడ్లు, కూడళ్లు వద్ద ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని చెప్పారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళా కార్మికుల భద్రతపై అవగాహన కల్పిస్తూ, పరిశ్రమలకు వెళ్లే మార్గంలో మరియు పరిశ్రమల లోపల వారి భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పరిశ్రమలకు వెళ్ళేటపుడు వాహనాల కోసం వేచి వున్నపుడు, బస్ స్టాప్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొందరు ఏదో సాకుతో మాటలు కలిపి చైన్ స్నాచింగ్ కు పాల్పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అలాగే పని ప్రదేశాలలో మరియు బయట లైంగిక వేధింపులకు గురైతే వెంటనే 100 లేదా 112 లేదా 1090 ఫోన్ నెంబర్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళా కార్మికుల భద్రతకు పెద్దపీట వేస్తూ అవసరమైన చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర ప్రత్యేక చర్యలు చేపట్టాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచనలిచ్చారు. అలాగే గంజాయి వాడకం, కోడిపందాలు, పేకాట వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై ఏదైనా సమాచారం వున్నా పోలీసులకు తెలియజేయాలన్నారు. వేలాది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ అత్యుత్తమ పారిశ్రామికవాడగా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న శ్రీసిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసుశాఖకు సహకరిస్తున్న శ్రీసిటీ సెక్యూరిటీ విభాగాన్ని అభినందిస్తూ, శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఎస్సై హరిప్రసాద్, శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ వై.రమేష్, వెర్మీరిన్ పరిశ్రమ మానవ వనరుల విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.



# నిట్టూరు రైతు భరోసా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ



యాడికి, సెప్టెంబర్ 17 (శుభోదయం న్యూస్) మండలంలోని నిట్టూరు రైతు సేవ కేంద్రంలో ఈ పంటకు సంబంధించిన ఈ కే వై సీ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పర్యవేక్షించడం జరిగింది. అన్ని రైతు సేవ కేంద్రాలలో ఖరీఫ్ పంట నమోదు పూర్తి అయిన రైతులు తప్పనిసరిగా ఈ కే వై సీ చేసుకోవాలని సూచించారు, ఈ కె వై సీ చేసుకుంటేనే అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉంటారు అని తెలియజేశారు,మీరు వేసిన పంటనే నమోదు చేస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆనంద్ బాబు ఆచారి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి ఫయాజ్ మరియు నిట్టూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛగ్రామాలేలక్ష్యంగా "స్వచ్ఛతా హి సేవ 2024"




బిట్రగుంట, (శుభోదయం న్యూస్):స్వచ్ఛగ్రామాలేలక్ష్యంగా తెలుగురాష్ట్రాల్లో ఈ నెల17నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న "స్వచ్ఛతాహి సేవ 2024 "కార్యక్రమంలోభాగంగా మంగళవారంబోగోలులో మండల పరిషత్ అభివృద్ధిఅధికారి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయినసందర్భంగా స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బోగోలుమండలపరిషత్ ప్రాథమికపాఠశాల నుండి అంబేద్కర్ కూడలివరకు, పాఠశాలవిద్యార్థులు, పంచాయితీసిబ్బంది, అంగన్వాడీసిబ్బంది, వైద్యఆరోగ్యశాఖసిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానికప్రజాప్రతినిధులతోకలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పైకార్యక్రమంలో సర్పంచ్ పందిపాటిఅనిత, మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు, ఇంచార్జ్ మండలవిస్తరణాధికారి అబ్దుల్ జహీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు ఐసిడిఎస్ సూపర్వైజర్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులనివారణకు "ఆల్బెండజోల్ " నివారణమార్గం



కావలి, (శుభోదయం న్యూస్ ): శరీరంలోని ప్రేగుల్లో చేరిన నులిపురుగుల నివారణకు ఒక్క ఆల్బెండజోల్ మాత్రతో చెక్ పెట్టవచ్చని ఒకటి నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు తప్పకుండా ఈ మాత్రలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ బోగోలు పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి తెలిపారు బోగోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ సర్వే ప్రకారం దేశంలో నురిపురుగుల బారిన పడిన ఒకటి నుండి 14 సంవత్సరాల పిల్లలు 22న కోట్ల మంది ఉన్నారన్నారు పిల్లలు మట్టిలో ఆడుకొని చేతులు కడగకపోవడం బహిరంగ మలవిసర్జన ద్వారా ఇది వ్యాప్తి చెందుతాయని వీటి బారిన పడిన పిల్లల్లో రక్తహీనత నీరసం కడుపునొప్పి వంటి లక్షణాలు ఉంటాయన్నారు నులిపురుగుల నివారణకు ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందని ప్రతి బిడ్డ ఈ మందును ఉపయోగించుకోవాలన్నారు పై కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సోనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాదయ్య అంగన్వాడి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ప్లాంట్ ఫర్ మదర్ ప్రోగ్రాం " కార్యక్రమంలో పాల్గొన్న - మంత్రి డోల!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల పరిధిలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో, మంగళవారం 'ప్లాంట్ ఫర్ మదర్ ప్రోగ్రాం' కార్యక్రమం జరిగింది. ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని ప్రసంగిస్తూ, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని కనుక ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచి చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. తదనంతరం బంగారమ్మ గుడి సమీపంలో గల చెరువు కట్ట పై మంత్రి వీరాంజనేయ స్వామి కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, స్థానిక సర్పంచ్ రవి, ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలేటి వెంకటస్వామి, ఏపీవో సుభాషిని, పంచాయతీ కార్యదర్శి అరుణ, వారి సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు మరియు స్థానిక రైతు నాయకులు పాల్గొనడం జరిగింది.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఎంవీఎస్ పార్వతి (సెక్టార్ సూపర్వైజర్)




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోట్రావులపాడు అంగన్వాడీ కేంద్రము నందు పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి అధ్యక్షతన నిర్వహించబడినవి. పోషక పదార్థాలను అంగన్వాడి కేంద్రంలో లోగో రూపంలో ప్రదర్శించి వాటి యొక్క ఆవశ్యకతను, వాటిలో ఉండే పోషకాలను తీసుకోవడం వల్ల కలిగే లాభాలను



వివరించడ మైనది.అన్ని రకాల పోషక పదార్థాలను తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఏవి లోపించిన పోషకార లోపం కలుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీల నుండి పిల్లలు, కౌమారదశ పిల్లల వరకు అన్ని రకాల ఆహార పోషకాలను కలిగే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలతో పాటు చిరు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకోవాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తప్పక పంపాలని అన్నారు. తదుపరి గర్భవతులకు శ్రీమంతం నిర్వహించి, గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించడ మైనది. కార్యక్రమంలో ఎమ్మెస్ కే షేక్ అబిద, కార్యకర్తలు సుబ్బలక్ష్మి, సునీత హెల్పర్స్ చంద్రకళ, రత్తమ్మ ,గర్భిణీలు బా, పిల్లలు ,కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పట్టణంలోని సి ఎస్ పురం రోడ్డు నందు హజరత్ మహబూబ్ సుభాని స్వామి దర్గా వద్ద మురుగు కాలువ దుర్వాసనతో భక్తులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా స్థానిక టిడిపి నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన డాక్టర్ ఉగ్ర పంచాయతీ అధికారులకు ఆదేశాలిచ్చి కాలువపై సిమెంటు రాళ్లను ఏర్పాటు చేసి తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని సూచించడం జరిగింది. స్థానిక టిడిపి నాయకులు పంచాయతీ అధికారులతో కలిసి సోమవారం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్ బాబు, షేక్ మాచర్ల రహిమాన్, సయ్యద్ ఖాదర్బాషా, మెంటా నరసింహారావు, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్తాల భాస్కర్ మనోజ్ ను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల

## వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):పామూరు మండలం కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మార్తాల మాల్యాద్రి కుమారుడు మార్తాలా భాస్కర్ మనోజ్ ఇటీవల రోడ్డు గాయపడ్డాడు విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 40000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా కుటుంబానికి భరోసాను కల్పించారు కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య పామూరు సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి , బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ నీలం వెంకట రమణయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం నక్క మాల్యాద్రి రెడ్డి పిచ్చాలా తిరుపతిరెడ్డి ఇరగల వెంకటేశ్వర రెడ్డి ఎంపీటీసీ నీలం శ్రీరాములు నీలం వెంకటేశ్వర్లు రోసి రెడ్డి వైయస్ రెడ్డి వెంకటరెడ్డి కాకర్ల నరసింహా పిచ్చల బ్రహ్మారెడ్డి సుబ్బారెడ్డి, హెచ్ఎంపాడు నాయకులు ఆదినారాయణ రెడ్డి, తాతపూడి నాని, గోన జేమ్స్, గంజి వెంకటేశ్వర రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# మార్తాల భాస్కర్ మనోజ్ ను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల

## వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మార్తాల మాల్యాద్రి కుమారుడు మార్తాలా భాస్కర్ మనోజ్ ఇటీవల రోడ్డు గాయపడ్డాడు విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 40000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య పామూరు సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి , బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ నీలం వెంకట రమణయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నక్క మాల్యాద్రి రెడ్డి, పిచ్చాలా తిరుపతిరెడ్డి, ఇరగల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ నీలం శ్రీరాములు, నీలం వెంకటేశ్వర్లు, రోసి రెడ్డి వైయస్ రెడ్డి వెంకటరెడ్డి కాకర్ల నరసింహా పిచ్చల బ్రహ్మారెడ్డి సుబ్బారెడ్డి, హెచ్ఎంపాడు నాయకులు ఆదినారాయణ రెడ్డి, తాతపూడి నాని, గోన జేమ్స్, గంజి వెంకటేశ్వర రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుజనా చౌదరి ఔదార్యం

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ఆదేశాలతో 46వ డివిజన్ పరిధిలో అనారోగ్యంతో మరణించిన కర్రి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. నిరుపేద అయినటువంటి కర్రి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని బిజెపి 46 వ డివిజన్ మండల అధ్యక్షులు దేవిన హరిప్రసాద్ సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యకర్తలకు ఎన్డీయే కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బ్రిటీష్ నాటి రూల్స్ బద్దలుకొట్టారు.. ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం..



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్)ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల్లో రెడ్కార్పెట్లు కనపడవ్. పోడియంలు కానరావ్.. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో తరతరాలుగా సాగుతున్న రాచరికపు రూల్స్ను బ్రేక్ చేస్తూ%ఔ% ఫ్రెండ్లీ గవర్నెన్స్కు శ్రీకారం చుట్టింది ఏపీ ప్రభుత్వం.కోర్టుల్లో న్యాయమూర్తి తరహాలో కూర్చునే సబ్ రిజిస్ట్రార్ సీటింగ్ పద్ధతిని మార్చనుంది. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోలాగే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కూడా సింపుల్గానే ఉండేలా చర్యలు తీసుకుంది. ఇంతకాలం పాటించిన విధానం ప్రజలను అవమానించేలా ఉందంటూ అన్ని ఆఫీసుల్లో రెడ్కార్పెట్లు, పోడియంలను తొలగించాలని నిర్ణయించింది. ప్రజలకు సేవ చేయాలే తప్పా వారి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని అధికారులకు స్పష్టం చేసింది. అంతేకాదు పనులు ఆలస్యమైతేంప్రజలకు మంచినీళ్లు, టీ,కాఫీ లాంటివి అందించాలంటూ ఏపీ ప్రభుత్వం కొత్త పద్ధతిని తీసుకొస్తోంది.ప్రభుత్వ ఆదేశాలతో విజయవాడ గుణదలలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పోడియంను తొలగించారు రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా. మరో రెండ్రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల రూపురేఖలు మారిపోనున్నాయని తెలిపారు. పాత పద్ధతులు ప్రజలను ఇబ్బందిపెట్టేలా ఉన్నాయని వివరించారు.ప్రజలకు మర్యాదపూర్వకంగా పనులు చేసి పెట్టాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారిరైనా ఉందని సిసోడియా చెప్పారు. మొత్తంగా%ఔ% ప్రభుత్వ నిర్ణయంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# సింగినగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిత్యావసర సరుకులు అందచేశారు




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : నియోజకవర్గ శాసనసభ్యులు, బోండా ఉమామహేశ్వరరావు చేతులమీదగా టీ ఎన్ టీ యూ సి వరద భాధితుల సహాయర్థం,సెంట్రల్ నియోజకవర్గం కార్మికులకు,నిత్యఅవసరం సరుకులు, దుప్పట్లు, పళ్ళాలు,900మంది కార్మికులకు పంపిణి చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ కార్మిక సంఘాలలో ఒకటి, ఈ సంఘం రాష్ట్రంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నదని. కష్టకాలంలో అత్యవసరంగా ప్రజలు వినియోగించుకునే ఆటో రవాణా ఎంతో ఉపయోగకరమని వీరి సేవలను కొని ఆడారు, ఈరోజు సెంట్రల్ నియోజకవర్గంలోని టీ ఎన్ టీ యూ సి ఆటో డ్రైవర్లకు వరద బాధితులకు బకెట్లు,దుప్పట్లు,2 గలాసులు,1ప్లేట్,1టవల్,1లుంగీ, అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ టీ ఎన్ టీ యూ సి అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా, ముని అప్పలస్వామి, కరణం సుబ్రహ్మణ్యం, కాశీ, రాజేష్, నీలం మధు, శివయ్య, ఆంజనేయులు, దండూరి శ్రీను, అప్పలనాయుడు, పార్ధనాయుడు, లక్కీశెట్టి కనకరావు, భవాని శంకర్ తదితర టీ ఎన్ టీ యూ సి కార్మికులు పాల్గొన్నారు...

# ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు



కనిగిరి ఆర్ సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్ ):పీఎం మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో కూటమి శ్రేణులతో కలసి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కేక్ కటింగ్...రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు మునిసిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని జండా ఊపి ప్రారంభించి వారితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా చీపురు స్వయంగా ఆసుపత్రి




పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు.పచ్చదనం, పరిశుభ్రత పట్ల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేపట్టాలిప్రజలు భాగస్వామ్యులై పల్లెలను, పట్టణాలను పరిశుభ్రత దిశగా నడిపించేందుకు కృషి చేయాలన్నారు. జబ్బులు బారిన పడ్డాక జాగ్రత్త పడే కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే మంచిది.విశ్వకర్మ జయంతి సందర్భంగా బ్రహ్మంగారి దేవస్థానంలో విశ్వ బ్రాహ్మణ సోదరులతో కలసి పూజలువిశ్వబ్రాహ్మణులు చేపట్టిన ర్యాలీ ప్రసరంభించి వారితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.

# యువత రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి సీఐ వెంకటేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):రక్త దాతల వాట్సాప్ సమూహము ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం కందుకూరు లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.వేంకటేశ్వర రావు రిబ్బన్ కత్తిరించి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత రక్త దానం తో రోగులను కాపాడుట సామాజిక బాధ్యత గా చేసుకోవాలని అన్నాడు. బ్లడ్ డోనార్స్ గ్రూప్ సభ్యులు తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో రక్త దానం చేసి ప్రాణాపాయం లోని రోగులను కాపాడుట గొప్ప విషయం అన్నాడు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బెల్లం జయంత్ కుమార్



మాట్లాడుతూ బ్లడ్ డోనార్ గ్రూప్ సభ్యులు అర్ధరాత్రి సమయంలో కూడా స్పందించి దూర ప్రాంతాలకు కూడా వెళ్ళి స్వచ్ఛందంగా రక్త దానం చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ గ్రూప్ లో వున్న తాను కూడా తన యొక్క అరుదైన గ్రూప్ ఏ బి - నెగెటివ్ రక్తాన్ని అనేక సార్లు రక్త దానం చేసానని అన్నారు. ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఇన్చార్జి మంగళగిరి నరసింహరావు మాట్లాడుతూ ఇప్పుడు ఒంగోలు రెడ్ క్రాస్ లో అధునాతన యంత్ర. పరికరాల ద్వారా ఒకరు దానం చేసిన రక్తాన్ని ఐదుగురికి ఇవ్వగలం, ఏ రోగిని కూడా బదులు రక్తం అడగకుండా సురక్షితమైన రక్తాన్ని అందిస్తున్నాము కాబట్టి ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సేవలు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. డాక్టర్ . చక్కా వెంకట కేశవ రావు రక్త దాతలకు అభినందనలు తెలిపారు. సక్షం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చన్నా వెంకట రామాంజనేయులు ఈ గ్రూపు లోని రక్త దాతల సేవలను వివరించారు. కందుకూరు పట్టణ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ , గ్రూపు అడ్మిన్ పూరిపత్తి .శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ, రక్త దాన శిబిర నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో 41 మంది రక్త దానం చేశారు.

# యాడికి నంబర్ 3 స్కూల్ లో విద్యార్థులకు కంటిఉచిత కంటి పరీక్షలు



యాడికి (శుభోదయం న్యూస్) : మండల పరిధి లోని నెంబర్ 3 యం పీ పీ స్కూల్ లో మంగళవారం తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.114మంది విద్యార్థినీ, విద్యార్థులలో ఎనిమిది మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు. అవసరమయిన పిల్లలకి కంటి మందులు ఉచితంగా అందచేశారు.ఈకార్య క్రమం లో ప్రధానోపాధ్యాయు రాలు ఏ.సుశీలా బాయి ,ఉపాధ్యాయులు పీ. నబీరసూల్ తదితరులుపాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలి

## తల్లపురెడ్డి వీరారెడ్డి నిదానపు ఫ్రాన్సెస్



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : ప్రకృతి సమతుల్యం గా ఉండాలంటే మొక్కలు నాటాలని, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు కనీస బాధ్యతగా స్వీకరించాలని నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం ఉదయగిరి మండలం ఆర్లపడియ గ్రామ టిడిపి నాయకులు తల్లపురెడ్డి వీరారెడ్డి, టిడిపి యువ నాయకులు నిదానపు ఫ్రాన్సెస్ లు అన్నారు. మంగళవారం ఆర్లపడియ గ్రామంలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల అదేశాలతో తల్లపురెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అంకయ్య, తొగురు బాల, తలపరెడ్డి పిచ్చిరెడ్డి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# స్వచ్ఛత హీ సేవా సందర్భంగా

## దిగువ తొట్లిపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు




తనకల్లు (శుభోదయం న్యూస్):కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్వచ్ఛభారత్ కోసం స్వచ్ఛత హీ సేవా అనే కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని దిగువ తొట్లి పల్లి పంచాయతీ నందు పరిశుభ్రత పై మెగా డ్రైవ్ ఆరోగ్య సంరక్షణ సేవలు ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమం సందర్భంగా ప్రజలకు బ్లీచింగ్ దోమల నివారణ మందుల పిచికారి మొక్కల పెంపకం, పరిశుభ్రతపై అవగాహన వర్షపునీటి నిల్వ ఇంకుడు గుంతలు నిర్మాణాల నిర్వహణపై అవగాహన వాటర్ ట్యాంకులు తాగునీటి నిర్మాణాల శుభ్రత పై అవగాహన, చెత్తను సృష్టించే ఆర్ట్ శానిటేషన్ పార్కులపై అవగాహన పరిశుభ్రత పలు అంశాలపై ప్రజలకు తొట్లపల్లి పంచాయతీ అధికారులు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ నాయక్, స్కూల్ టీచర్ అరుణ, సర్పంచ్ సురేష్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మబ్బు అనిల్ రెడ్డి, లొట్టారెడ్డి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా 11వ రోజు గణనాథుని నిమజ్జనం

సిద్ధవటం, సెప్టెంబర్ 17, (శుభోదయం న్యూస్ ): సిద్ధవటం దిగువపేట గాంధీ వీధికి చెందిన వినాయక నిమజ్జనం 11 రోజులు అట్టహాసంగా పూజలు నిర్వహించి ఆనందోత్సవాల మధ్య మంగళవారం నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా గణనాథునికి అభిషేకాలు పూజలు అర్చనలు చేసి నైవేద్యం సమర్పించి అనంతరం నిమజ్జనా కార్యక్రం ప్రారంభించారు ఈ సందర్భంగా గాంధీ వీధి





భక్తులందరూ ప్రతి ఇంటికి కాయ కర్పూరం సమర్పించి గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం పిల్లలు పెద్దలు తేడా లేకుండా రంగులు పూసుకుంటూ కేరింతలు కొట్టారు డ్రమ్స్ డీజే పండరి భజనలు కమ్మ చెక్కభజనలతో డ్యాన్సులు చేసుకుంటూ గ్రామోత్సవంలో పాల్గొని సంతోషంగా గణనాథునికి పెన్నా నదిలో కొలువు తీర్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కమిటీ కార్యకర్తగా నిలబడి కార్యక్రమం సజావుగా జరిపించారు గాంధీ వీధి గణేష్ నిమజ్జన కమిటీ తమ యువత భక్తులు భారీ సంఖ్యలో మహిళలు పిల్లలు పాల్గొని కోలాటం నిర్వహించారు భక్తులందరికీ పండగ భజనలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పూజారి కల్లోజు శంకరయ్య మరికొందరు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ఆటో డ్రైవర్లకు రక్షణ కల్పించాలి



రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్) : ఆన్లైన్ ఆటో డ్రైవర్ లకు(రాపిడ్ ఉబర్ ఓలా ) రక్షణ కల్పించాలని వారికి రూ 60 లు రూపాయలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా నేతలు తాటిపాక మధు కే రాంబాబు డిమాండ్ చేశారు...మంగళవారం ఉదయం స్థానిక అంబళ్ల సూర్యరావు భవన్లో ది రాజమండ్రి ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం కే రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది ముందుగా మధు మాట్లాడుతూ ఆన్లైన్ డ్రైవర్ల అందరూ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు కార్మిక హక్కుల కోసం వారి న్యాయమైన సమస్యల కోసం ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందని అలాంటిది మీ యూనియన్ ను ఏఐటియుసి అనుబంధంగా చేయడం మంచిదని అన్నారు రైల్వే స్టేషన్ ఆర్టిసి కాంప్లెక్స్ డి మార్ట్ తదితర బిజీగా ఉన్న ప్రాంతాల్లో ఆన్లైన్ డ్రైవర్లకు పాయింట్లు ఏర్పాటు చేయాలని మధు డిమాండ్ చేశారు కొన్ని ప్రాంతాల్లో స్థానిక ఆటో వారు ఆన్లైన్ డ్రైవర్ పై ఘర్షణలకు దిగుతున్నారని ఇది మంచి పరిణామం కాదని ఆయన అన్నారు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు మాట్లాడుతూ యూనియన్లు ప్రతి ఒక్కరు ఏర్పడి చేసుకోవాలని అదేవిధంగా యూనియన్లు కాపాడుకోవాల్సిన అవసరం మీకు ఎంతైనా ఉందని ఆయన అన్నారు నరేంద్ర మోడీ అధికార%శీ% లోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కార్మిక హక్కులను తూట్లు పొడుస్తున్నారని దీన్ని కూడా మీరు అర్థం చేసుకోవాలని రాంబాబు తెలిపారు ఏఐటీయూసీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు వి కొండలరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆన్లైన్ ఆటో డ్రైవర్ అందరూ ఐక్యంగా ఉండాలని మీ సమస్యలపై పోరాడాలని దానికి ఏఐటీయుసి సంపూర్ణ సహకారం అందిస్తుందని కొండల్లో తెలిపారు నూతన కార్యవర్గం ఎన్నిక ది రాజమండ్రి ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తాటిపాక మధు అధ్యక్షులుగా కే రామచంద్రరావు ఉపాధ్యక్షులుగా ఆర్ రవి జనరల్ సెక్రెటరీగా ఎన్ శివ జాయింట్ సెక్రెటరీగా ఆర్ సురేష్ తో పాటు మరో పదకొండు మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా సైమన్ పీటర్, కె విజయ్ టి సంతోష్ కుమార్ ది గణేష్ ఎల్ సాయికృష్ణ తదితరులు ఉన్నారు...

## నులిపురుగుల నివారణమాత్రలు తప్పక వేయించాలి



సిద్దవటం, సెప్టెంబర్ 17, (శుభోదయం న్యూస్):నులిపురుగుల నివారణకు చిన్నారులకు తప్పక మాత్రలు వేయించాలని అంగన్వాడి కార్యకర్త బి.సుబ్బలక్షుమ్మ అన్నారు. మండలంలోని మాధవరం-1 అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిన్నారులకు నులిపురుగుల మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల పొట్టలో నులిపురుగులు చేరడం వలన రక్తహీనత, వస్తుందని దీంతో ,ఆకలి మందగించడం,కడుపు నొప్పి,వికారం,వాంతులు వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సుజాత పాల్గొన్నారు.

## తాడిపత్రి మరియు యాడికి తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



యాడికి (శుభోదయం న్యూస్) : తాడిపత్రి మరియు యాడికి తహశీల్దార్ కార్యాలయాలను మంగళవారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రికార్డ్ రూమ్ లను పరిశుభ్రంగా మరియు రికార్డులను క్రమ పద్ధతిలో అమర్చి వాటి యొక్క



వివరములు తెలుపు విధంగా సూచన కార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు గదికి సంబంధించిన రిజిస్టరును నిర్వహించాలని, రికార్డు రూముకు సంబంధించి ప్రతినిత్యం పనిచేసేవిధంగా సి సి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఉద్యోగులు అందరూ నిర్ణీత సమయంలో కార్యాలయమునకు హాజరు అయ్యేవిధంగా చూడాలని, బాధ్యతతో పనిచేసే విధంగా చూడాలన్నారు. అలాగే కార్యాలయానికి వచ్చే ప్రజలు వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే విధంగా చూడాలన్నారు. భూమి సమస్యల మరియు రెవెన్యూ సేవల మీద ప్రత్యేక దృష్టి ఉంచి వాటిని నిర్ణయించిన సమయంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరా 100 శాతం ప్రతి నెలా జరగాలని, ప్రభుత్వం నుండి అందే పథకాలను సరైన పద్ధతిలో ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. అలాగే కార్యాలయం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మరియు యాడికి తహసీల్దార్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



బుచ్చియ్యపేట (శుభోదయం న్యూస్): కడుపులో నులిపురుగులు ఉంటే పిల్లల ఎదుగుదలను హరించి వేస్తుందని ఎంపీహెచ్ఈఓ మోషేష్ తెలిపారు బుచ్చయ్య పేట మండలం సీతియ్యపేట, లోపూడి బంగారుమెట్ట ఎల్బీపీ అగ్రహారం వడ్డాది తదితర గ్రామాల్లో ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. బంగారుమెట్ట ఎంపీపీ స్కూల్ నీ ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు గల బాలి బాలికలకు ప్రతి 6 నెలలకు ఒకసారి ఈ మాత్రలు వేయాలని అన్నారు పిల్లల్లో రక్తహీనత ను పోగొట్టి పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ముఖ్య పాత్ర వహిస్తుందఅన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హేమశ్రీ,వైద్య సిబ్బంది ప్రభావతి, ఆశ వర్కర్లు, కుమారి, రోషిమీరే, అంగన్ వాడి కార్య కర్త కడియం జ్యోతి, హెల్పర్, సునీత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## స్వచ్ఛతే సేవ ర్యాలీ నిర్వహించిన నాయకులు, అధికారులు



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : గ్రామాలలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుంకర అంజనాద్రి అన్నారు. మండల కేంద్రమైన వరికుంటపాడు ఎంపీడీవో కార్యాలయం నుంచి జాతీయ రహదారి 565 పై బస్టాండ్ కోడలు వరకు ఎంపీడీవో ఎన్ మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి స్వచ్ఛతే సేవ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంవత్సరంలో 100 గంటలు ప్రతి వారానికి రెండు రోజులు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే లా కష్టపడాలన్నారు. ఎవరికి వారు ముందుగా నేను నా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే విధంగా ఉండాలని అలా ఉన్నప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ గ్రామాలలో మొక్కలను నాటి వాటిని రక్షించాలని సూచించారు అనంతరం జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛత సేవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జి పోకా మహేష్, లార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి నూనె ప్రసాద్, తెల్ల గొర్ల వెంకటయ్య, పొద మాధవరావు, కొత్తులూరి మహాదేవ, ఆంద్ర పరందామి రెడ్డి,ఆంద్రా శివరామిరెడ్డి, నల్లగొర్ల వెంగళరావు,సుంకర రాధా కృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,లింగం మాలకొండయ్య,ఆవుల అరుణమ్మ ,చావా లక్ష్మీనారాయణ,అరుణారెడ్డి,పఠాన్ రసూల్, జూనియర్ అసిస్టెంట్ బొబ్బ రామకృష్ణారెడ్డి, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే కొండపి నియోజకవర్గ రహదారుల మరమ్మత్తులను పరిష్కరించండి!

### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ

### మంత్రి బీసీ జనార్దన్ కలిసి విన్నవించిన దామచర్ల సత్య.




టంగుటూరు (శుభోదయం న్యూస్) : కొండపి నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో, అసంపూర్తిగా మిగిలిపోయిన రహదారుల విషయంపై చర్చించేందుకు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మంగళవారం రాష్ట్ర సచివాలయ కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ ను కలవడం జరిగిందని, పార్టీ శ్రేణులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం లో అదేవిధంగా రాష్ట్ర అంతర్గత రహదారుల విషయంలో, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల మరమ్మతులు విషయం గురించి మంత్రి జనార్ధన్ కు విన్నవించడం జరిగిందని, అందుకు స్పందనగా మంత్రి జనార్ధన్ పూర్వపురాలను పరిశీలించి అసంపూర్తిగా మిగిలిపోయిన రాష్ట్ర మరియు నియోజకవర్గల రహదారుల అంశాలపై పరిష్కార మార్గాలు తీసుకుంటామని, హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## కాకు నవీన్ కుటుంబాన్ని పరామర్శించి రూ.15000 ఆర్థిక సహాయం చేసిన దద్దాల



కనిగిరి ఆర్సి ఇంచార్జ్,శుభోదయం న్యూస్:పామూరు మండలం బుక్కాపురం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు లికాకు పెద్ద గంగయ్య కుమారుడు కాకు నవీన్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 15000 ఆర్థిక సహాయం చేశారు..ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాని భరోసా కల్పించిన కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, వైసీపీ నాయకులు కాకు గంగయ్య, కుర్రా నాగరాజు, కొలనీడి వెంగళరావు, పిన్నబోయిన నరసింహులు, మట్టే అంకబాబు, కుర్రా నాగభూషణం, చింతం సుధాకర్,నియోజకవర్గం ఎస్సీ వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, ఆదిరాయణ రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, నాని, జేమ్స్, గంజి రవీంద్ర, గోన దానయ్య,ఈర్ల శ్రీను,వైసీపీ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మర్రి రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ చిట్స్ ఎండి కోళ్ల పూడి శ్రీనివాసరావు వరద బాధితుల నిమిత్తం కోటి రూపాయలు విరాళం



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 17 : బాపట్ల పట్టణం బాపట్ల వాస్తవ్యులు కోళ్లపూడి కాంతారావు గారి సోదరుడు శ్రీరామ్ చిట్స్ ఎండి కోళ్ల పూడి శ్రీనివాసరావు గారు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణకు వరద బాధితుల నిమిత్తంఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి కోటి రూపాయలు విరాళం అందించారువారికి మన బాపట్ల పట్టణ ప్రజలు ఆర్యవైశ్య సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

## వినాయక శోభ యాత్ర వేల



దోమ, (శుభోదయం న్యూస్):దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో బ్యాడ్ బాయ్స్ నిర్వహించిన వినాయకునికి నవ రాత్రులు పూజలు జరిపి అనంత చతుర్దశి నాడు ఘనంగా బాజా బజంత్రి మధ్యన కోలాట నృత్యాలతో భజనలతో యువకుల ఉత్సాహం తో శోభ యాత్ర లో పాల్గొన్నారు.అలాగే జనం సాక్షి పాత్రికేయుడు మాట్లాడుతూ శోభ యాత్ర లో ఎలాంటి అవాంఛ నియ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. శాఖ మోత్కూరు సంగా కార్యకర్త మాట్లాడుతూ ఇలాంటి హిందూ సాంప్రదాయాలను భావితరాల వారికి తెలియచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ బాబు, కిరణ్, నరేష్,నాగేష్, హరికంత్, హనుమంతు, సురేష్,రాజు,చెన్నకేశవ,శ్రీనివాస్,మల్లేష్,వెంకట్,సాయి,వెంకట్,వినయ్,శ్రీను,పర్వేజ్, వివాణ్,విలాస్, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీని ప్రారంభించిన మంత్రి ధనసరిచితక్క





వెంకటాపురం, (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నూతనంగా ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రివర్యులు ధనసరిచితక్క (అనసూర్య ) మహబూబ్ పార్లమెంటు సభ్యుడు కోరిక బలరాం నాయక్ కూడా రావడం జరిగింది. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అలాగే భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు ఈ యొక్క రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. దాంట్లో పాల్గొన్న విద్యార్థులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి గోపాల్ కుమారుడు లివర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో కొంపల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మంగళవారం బాధితుడిని పరామర్శించారు. అనంతరం చికిత్స నిమిత్తం 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అమ్మగారి సదానంద రెడ్డి, వాసుదేవారెడ్డి, చంద్రారెడ్డి, నల్తూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ భగవానుడి'కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డిని విశ్వకర్మ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లక్కన్ సింగ్, ఉద్యానంద్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, జితేంద్ర యాదవ్, సురేష్, నాగిరెడ్డి, కృష్ణ, ఆటో యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా......



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితుని చేస్తానని లేకుంటే నా మెడమీద తలకాయ ఉండదని చెప్పిన కేసీఆర్ తల ఎక్కడ పెడతావు కేటీఆర్పాతబస్తీ ని ఇస్తాంబుల్ మరియు కరీంనగర్ ను లండన్ చేస్తానన్న మీ నాయన ఎక్కడ పడుకున్నాడు కేటీఆర్తన సొంత నియోజకవర్గంలో రైలు ప్రమాదంలో చిన్నారులు చనిపోయిన మరియు కొండగట్టు బస్సు ప్రమాదంలో 60 మంది పైగా చనిపోయిన పరామర్శించని కెసిఆర్ ఎక్కడ పడుకున్నది చెప్పు కేటీఆర్తెలంగాణ ఉద్యమకారులపై మానుకోటాలో ఫైరింగ్ చేసిన కౌశిక్ రెడ్డి తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేస్తా అనుడు పెద్ద జోకు కాదా కేటీఆర్ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన అసభ్య పదజాలం ఉపయోగిస్తే మేము కూడా అదే విధంగా జవాబు చెప్తాం జాగ్రత్త కేటీఆర్, కౌశిక్ రెడ్డిదుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ఈ రోజు అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో భారతదేశంలో హైదరాబాద్ విలీన దినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనపై అసభ్య పదజాలం ఉపయోగించడం బాధాకరమని అన్నారు. కేటీఆర్ గారికి దమ్ముంటే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తా లేకుంటే నా మేడ మీద తలకాయ ఉండదు అని చెప్పిన కేసీఆర్ మెడ ఎక్కడ పెడతావ్ సన్యాసి సమాధానం చెప్పు అని ప్రశ్నించిన పాతూరి వెంకటస్వామి గౌడ్. ఇంటికో ఉద్యోగం ఇస్తా అని చెప్పి మోసం చేసిన కెసిఆర్ ను ఏం చేస్తావ్ సన్యాసి. కరీంనగర్ ను లండన్ చేస్తా, పాతబస్తిని ఇస్తాంబుల్ చేస్తా అని చెప్పిన నీ అయ్యను ఏం చేస్తావ్ కేటీఆర్ సన్యాసి. సొంత నియోజకవర్గం గజ్వేల్ లో రైలు ప్రమాదంలో చిన్నారులు చనిపోతే అలాగే కొండగట్టు బస్సు ప్రమాదంలో 60 మంది చనిపోతే ముఖ్యమంత్రిగా ఏమి చేయని వ్యక్తి నేడు తెలంగాణలో వరదలు వచ్చి తెలంగాణ ఆగమైతే ప్రధాన ప్రతిపక్ష నాయకుడై ఉండి ప్రజలను ఓదార్చలేని మీ అయ్యని ఏం చేస్తావు చెప్పు కేటీఆర్ అని కోరారు. అలాగే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ కోసం చనిపోతానని చెప్తున్నా సన్యాసి నువ్వు హుజురాబాద్ లో ఓట్లు వేయకుంటే భార్యా, కూతురితో సహా ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి హుజరాబాద్ ప్రజలను మోసం చేసి గెలిచిన వెధవ సన్యాసివి నువ్వు తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకుంటాను అని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మానుకోటలో ఉద్యమకారులపై ఫైరింగ్ చేసిన వెధవవు నీకు తెలంగాణ పై ప్రేమ ఉన్నదా. ఇది పెద్ద జోకు కాదా కౌశిక్ రెడ్డి, కేటీఆర్ అని అడిగినారు. బిడ్డ కేటీఆర్, కౌశిక్ రెడ్డి మీకు ఒకటే చెప్తా ఉన్నా మాకు మాటలు రాక కాదు, మాట్లాడరాక కాదు, కానీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని చెప్పి మాట్లాడతలేం. మీరు ఇదే భాషను ఉపయోగిస్తే మేము కూడా మీ చెమడాలు తీస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటం మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, సేవాదళ్ మండల అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత, మాజీ టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, ఉత్తమ్ నరేష్, షేర్ పల్లి స్వామి, వంజరి మల్లేశం, కూతురు చందు, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, వేల్పుల యాదగిరి ముదిరాజ్, ఎర్రోళ్ల బాల్ నర్సు, అబ్బుల లోకేష్ గౌడ్, జీడిపల్లి రమేష్, కడవెరుగు నాగరాజు, ఉత్తం రాజు, మారి దుబ్బరాజు, పాపని శ్రీధర్ గౌడ్, దాసరి నర్సింలు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ మహా గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న బొల్లారం నాయకులు



పటాన్చెరు:(శుభోదయం న్యూస్ ):హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ 70 అడుగుల శ్రీ సప్తముఖ శక్తి మహాగణపతి నిమజ్జన శోభాయాత్రలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి'లు మహాగణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తజన సమూహంలో శోభాయాత్రగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. గణపతి బొప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్'కి నినాదాలతో నిమజ్జన సంబరాలు అంబరాన్ని తాకాయి. నిమజ్జన కార్యక్రమంలో ప్రతి యేడు పాల్గొనడం పై అనిల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖైతబాధ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, చందు, మహేందర్, ప్రవీణ్, మున్సిపల్ వాసులు దిగంబర్, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జిన్నారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



(శుభోదయం న్యూస్ ):ఈరోజు సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు వడ్డే కృష్ణపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ కొన్నింటి మహేష్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు నరేందర్ గౌడ్ జిన్నారం మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్ ఊట్ల మరియు సోలకపల్లి మాజీ ఉప సర్పంచులు జింకల రవి రాజు రెడ్డి మరియు శంకరయ్య నాగరాజు వీరేందర్ నర్సింగరావు భాస్కర్ మల్లేష్ పలుగురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినం

### జెండా ఆవిష్కరణ చేసిన వంగేటి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బిజెపి పార్టీ సంగారెడ్డి జిల్లా



పటాన్చెరు : (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రము లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం భారత ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా జిన్నారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయం ఎదుట దేశ ప్రధాని మోడీ జన్మదిన ఘనంగా నిర్వహించి పండ్లు స్వీట్లు గ్రామ ప్రజలకు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పి.మధుసూదన్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు దోమడుగు రమేష్ మండల ప్రధాన కార్యదర్శిలు, ఎం.రాజు, వై, వెంకటేష్ మండల ఉపాధ్యక్షులు కమ్మరి కృష్ణ, పూడూరు సుధాకర్, బిసి మోర్చా అధ్యక్షులు శంకర్ కోశాధికారి సిహెచ్ వెంకటేష్, మండల కార్యదర్శి లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్ లక్ష్మణ్ మహేష్ బూత్ అధ్యక్షులు వీరేష్ రాజ భార్గవ్ మహేష్ యాదవ్ ఏ వెంకటేష్ సాయి అశోక్ రఘు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో ఉందాం..




పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం నాడు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.మండల విశ్వకర్మ నాయకులు వివిధ పార్టీల నాయకులతో కలిసి విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు.పాతూరు లోని వెంకటేశ్వర ఆలయంలో అట్టహసంగా హెూమం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విశ్వకర్మ భగవానుడికి వేద పండితులు నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు.విశ్వకర్మలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిచాలని వారు కోరారు.కులాలు,వృత్తి వేరైనా ఐక్యమత్యం తో ఉండి సమాజ నిర్మాణంలో ప్రతి



ఒక్కరూ కలిసి పని చేయాలని ఆకాంక్షించారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకై పాపన్నపేట మండలంలోని 18 గ్రామపంచాయతిలకు లాగిన్ చేయాలని కోరారు.ఇందులో భాగంగా విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు వడ్ల కుబేరుడు,పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చారీ,నాయకులు,సభ్యులు..మిన్పూర్ శ్రీనివాస్,వెంకటేశం,సాయిలు,రఘు,ప్రభు,శ్రీను,నర్సింలుచారీ,భాగేష్,నాగరాజు,దత్తు..నాయకులు గురుమూర్తి గౌడ్,నరేందర్ గౌడ్,బికొండ రాములు,ఉప్పరి వెంకటేశం,బెస్త బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ పల్లకీసేవ





పాపన్నపేట(శుభోదయం న్యూస్):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు.అర్చకులు పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.రాజగోపురం,ఈశ్వరాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవ కన్నుల పండువగా సాగింది.ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ,రవి వీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు....

### ప్రపంచ రికార్డ్ స్థాయి గుర్తింపు తెచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్






బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 17: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రోజు నుండి 100 రోజుల లోపే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను ప్రపంచ రికార్డ్ సాధించిందిరాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ప్రపంచ రికార్డ్ నెలకొల్పడం జరిగిందివరల్డ్ రికార్డ్స్ యూనియన్ సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన పంచాయతీ రాజ్ శాఖ నిర్వహించిన గ్రామ సభలను గుర్తించి ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ ను నిన్న సోమవారం ఉదయం హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ గారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారుఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేయడం ఆనందంగా ఉంది.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్య పరిరక్షణ ఎంపీడీవో శకుంతల




నల్లచెరువు (శుభోదయం న్యూస్)పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్య పరిరక్షణ అని మండల అభివృద్ధి అధికారి శకుంతల పేర్కొన్నారు.గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక కేజీబీవీ పాఠశాల, సచివాలయం-2 వెలుగు కార్యాలయం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితరచోట్ల ఎంపీడీవో శకుంతల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ,మాజీ ఎంపీపీ తాటిచెర్ల మాబుసాబ్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులతో కలిసి కార్యాలయాల చుట్టుపక్కల ప్రాంతాలలో పారిశుద్ధ పనులను నిర్వహించారు.అనంతరం కేజీబీవీ పాఠశాల ఒరవాయి రోడ్డు తదితర ప్రాంతాలలో రోడ్డుకి ఇరువైపులా పెరిగిపోయిన ముల్లకంపలను తొలగింప చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శకుంతల మాట్లాడుతూ



గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు.మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీలో ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఇందులో భాగంగానే మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.పరిసరాల పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యాన్ని వీడి తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మండల వ్యాప్తంగా అపరిశుభ్రతంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజా ప్రతినిధులు,ప్రజలు,అధికారులు కలిసి శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.మండల వ్యాప్తంగా ఎక్కడైనా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమాలను ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి నసీమా, పంచాయతీ సెక్రటరీ వసుంధర,తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు,పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



నల్లచెరువు (శుభోదయం న్యూస్)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వైద్యాధికారులు మంగళవారం ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని సూచించారు.బాల బాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణ వ్యవస్థలో చేరిన నూలిపురుగులు కారణమవుతాయని తెలిపారు.వీటిని అరికట్టేందుకు ప్రత్యేక జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఆల్ బెండజోల్ మాత్రలు వేయడం వలన నులి పురుగులు, బుద్ధి పురుగులు, ఇతర పరాణ జీవులను నశింప చేయవచ్చని తెలిపారు. దాని ద్వారా విద్యార్థులలో పోషకాహార లోపం, రక్తహీనత రాకుండా కాపాడుకోవచ్చు అని పేర్కొన్నారు.ఇందులో భాగంగా దాదాపు జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు మండల కేంద్రంలోని ఎంపీ యూపీ పాఠశాల విద్యార్థులకు దాదాపు 90 మంది వరకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. అనంతరం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య పరీక్షల్లో పరిశుద్ధ కార్మికులకు బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, ఎంపీడీవో శకుంతల,ఈ ఓ ఆర్ డి నసీమా, పంచాయతీ కార్యదర్శి వసుంధర, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకులు



తనకల్లు (శుభోదయం న్యూస్ ):భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా తనకల్లు లొ భారతీయ జనతా పార్టీ మండల నాయకులు నరేష్ ,సురేష్ గోపి ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తనకల్లు సంజీవయ్య నగర్ నందు కేక్ కటింగ్ చేసి ప్రజలకు పంచడం జరిగింది. ఈకార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు ఓబులేసు ,కొమ్మిది గంగాధర్ ,యువ నాయకులు నాగేంద్ర ,సంతోష్ ,సోము మహిళా నాయకురాలు జ్ఞానేశ్వరి మహిళలు ,పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీ శారద హై స్కూల్ లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

తనకల్లు (శుభోదయం న్యూస్ ):శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మండల వైద్యాధికారులు మంగళవారం ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని సూచించారు.బాల బాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణ వ్యవస్థలో చేరిన నూలిపురుగులు కారణమవుతాయని తెలిపారు.వీటిని అరికట్టేందుకు ప్రత్యేక జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఆల్ బెండజోల్ మాత్రలు వేయడం వలన నులి పురుగులు, బుద్ధి పురుగులు, ఇతర పరాణ జీవులను నశింప చేయవచ్చని తెలిపారు. దాని ద్వారా విద్యార్థులలో పోషకాహార లోపం, రక్తహీనత రాకుండా కాపాడుకోవచ్చు అని పేర్కొన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులకు దాదాపు 900 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. అనంతరం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య పరీక్షల్లో పరిశుద్ధ కార్మికులకు బిపి షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ , చైర్ పర్సన్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ , స్వర్ణలత, రవికుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ,బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్17, (శుభోదయం న్యూస్) తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గోదావరిఖని శివాజీనగర్ బీజేపీ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.సోమారపు లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమారపు లావణ్య హాజరై ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి బీజేపీ నాయకులు కలిసి కొబ్బరికాయ కొట్టి నా అనంతరం సోమారపు లావణ్య జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశానికి స్వాతంత్రం 1947 లో వచ్చినప్పటికీ హైదరాబాద్ తెలంగాణ నిజాం, మరియు రాజకారులు లో బందీ గా ఉన్న తెలంగాణను సర్దార్ వల్లబాయి పటేల్ గారి చొరవతో తెలంగాణ ని నిజం పరిపాలనుంచి విముక్తు చేసినటువంటి ఈ రోజు అని ఎందరో బలిదానాల్తో విముక్తి చెందిందిఅని చరిత్రను గుర్తుకు చేస్తూ బీజేపీ ప్రభుత్వం లో కి వస్తే సెప్ 17 నీ అధికారికంగా వుత్సవాసవాలు నిర్వతిస్తుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీనారాయణ పద్మ , శివరాం, సుధీర్ ,బూడిద రమేష్,కిషన్ రావు,సునీల్,శివ,సుధీర్,బీఎంఎస్ నాయకులు శ్యామ్,కుమారస్వామి, సతీష్,మేడిరాజు,రాజేంద్ర,రామ్మోహన్,సంపూర్ణ,అపర్ణ,పావని అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే.!

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్ని బలోపేతం చేయాలి.

కే రాజన్న, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ.జిల్లా కార్యదర్శి.



రామగుండం:(శుభోదయం న్యూస్ ):సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు ఈ నరేష్ అధ్యక్షతన నిరసన సభ జరిగింది. ఈ సదస్సులో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు జరిగిందని.ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 3000 గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజలకు పంచడం జరిగిందన్నారు.ఈ పోరాటంలో 4,000 మంది అమర వీరులైనారు.తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం భూస్వాముల అరాచకం, వెట్టి చాకిరి విముక్తి కోసం, బానిసత్వం పై తిరగబడి వీరోచితంగా రైతంగ




సాయుధ పోరాటం సాగిందన్నారు. చరిత్రను మరచిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అమర వీరుల త్యాగాలను పోరాటాలను పక్కదోవ పట్టిస్తూ, విలీనమని, విమోచ అని పాలకులు ఈ రోజు వక్రీకరిస్తున్నారని అన్నారు.ఈ దేశంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ సభలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రశ్న, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ.జిల్లా నాయకులు బి అశోక్ శంకర్ కే మల్లేష్ మెరుగు చంద్రయ్య ఎం దుర్గయ్య ఎం కొమరయ్య , కే మొగిలి, పైడిపల్లి రమేష్,ఎస్ తిరుపతి, ఎల్లయ్య, ఎడ్ల రవికుమార్, తిప్పని రాంకీ ,కే ధర్మేందర్, డి రాజేశం, నారాయణ, రాయలింగు ప్రేమ్ కుమార్, కాంపెల్లి మల్లేశం, జనార్ధన్, సదానందం.తదితరులు పాల్గొన్నారు,

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

### జెండా ఆవిష్కరించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని (శుభోదయం న్యూస్ ): రామగుండం నగరాన్ని ఉత్తర తెలంగాణ లోని ఇతర పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలో ఆయన పాల్గొని జాతీయ పతాకం వేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా అలాగే ప్రముఖ పారిశ్రామిక, వ్యాపార , విద్య , వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు.. మూత పడిన జెన్ కో విద్యుత్ సంస్థను అప్ గ్రేడ్ చేయించి సుమారు 8000 కోట్ల వ్యయంతో 800 మెగా వాట్ల ప్రాజెక్ట్ ను మంజూరు చేయించుకోవడంలో రామగుండం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచిందని అన్నారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , స్థానిక నాయకులు ఎంతో సహకరించారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే సుమారు రూ 250 కోట్లతో రామగుండం నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయని మరో రూ 100 కోట్లతో వివిధ రకాల పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రామగుండం నగరంలో జరుగుతున్న వివిధ వేడుకల నిర్వహణా ఏర్పాట్లలో ప్రభుత్వ అధికారులు , ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ టి పి సి , సింగరేణి , ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ పి డి సి ఎల్ తదితర సంస్థల అధికారులు పాలు పంచుకొని విజయవంతం చేస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ వల్లభ భాయ్ పటేల్ కృషితో నిజాం నవాబుల పాలన అంతమై తెలంగాణ లో ప్రజాస్వామ్య పాలన ఆరంభమైందని అన్నారు. ఎందరో అమర వీరుల త్యాగం , ప్రజల ఉద్యమాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని అన్నారు . తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో ఐదు అమలవుతున్నాయని అన్నారు . మరొకటి త్వరలోనే అమలు కానుందని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా వచ్చే నెలలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాల రైతులు ఈర్ష్య పడే విధంగా తెలంగాణలో ఋణ మాఫీ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్ . శ్రీకాంత్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బాల రాజ్ కుమార్ , ముస్తఫా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , అడ్డాల రామస్వామి , నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , ఎగ్జామినర్ వేణు మాధవ రెడ్డి . వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



గోదావరిఖని(శుభోదయం న్యూస్ ): గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి తరువాత జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ "1947 ఆగష్టు 15 రోజునుండి భారత దేశ ప్రజలు స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటుంటె, తెలంగాణ ప్రజలు మాత్రం నిజాంల నిరంకుశ పాలన క్రింద నలిగిపోయారని, రజాకార్ల అకృత్యాలకు తెలంగాణ మహిళలు బలైపోయారని, అలాంటి సమయంలో భారతదేశ మొట్టమొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో చేపట్టి 17 నాడు నిజాంను గద్దెదించి, తెలంగాణ ప్రజలకు నిజాంనిరంకుశ పాలన నుండి విమోచనాన్ని కలిగించారని, కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించకుండా, ప్రజాపాలన దినోత్సవం గా జరపడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని, చరిత్రను వక్రీకరించడమేనని". అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్, రాష్ట్ర నాయకులు సుంకె రాజు నేత, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్ కుమార్, నాగుల శివకుమార్, మొలుగూరి మహేష్, వెంగళ బలరాం రెడ్డి, మోడం సదానందం గౌడ్, గంజి భస్కర్, సిద్దం శ్రీధర్, అనుముల్ల రాం రెడ్డి, కన్నూరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్ ):స్థానిక లక్ష్మీ నగర్ రీగల్ సుమారు సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లు తిప్పారావు శ్రీనివాస్ హాజరై జెండాను ఆవిష్కరించారు అనంతరం తిప్పారపు శ్రీనివాస్ గట్ల రమేష్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటుంది. భారతదేశ మొత్తానికి ఆగస్టు 15.... 1947 లో స్వాతంత్రం తెలంగాణకు మాత్రం సెప్టెంబర్ 17న అప్పటి కాంగ్రెస్ పార్టీ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో మువ్వన్నెల జెండా తెలంగాణలో ఎగిరింది... దేశంలో 500 సంవత్సరాల విలీనం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. అప్పటి నైజాం ప్రభు తెలంగాణను భారత్ లో కాకుండా పాకిస్తాన్లో విలీనం చేస్తానని ప్రగల్భాలు పలికాడు. అతని మెడలు వంచి ఆపరేషన్ పోలో ద్వారా పోలీసు బలగాల సహాయంతో తెలంగాణకు విముక్తి తీసుకువచ్చిన సుదీనం ఈరోజు. 1200 విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణను సాధించుకున్నాము..కానీ గత పది సంవత్సరాలలో దొరల గడీలలో బందీలైన తెలంగాణను విముక్తి చేసి తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణను ,తెచ్చిన పార్టీ కాంగ్రెస్ ప్రజలు పట్టము కట్టారు.. అలాంటి కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే విధంగా గౌరవ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాలను చేస్తూ ప్రజా రంజకంగా ప్రజల అవసరాలు తీరుస్తూ పాలనచేస్తుంది ..అందుకే దీనిని ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాము.. ప్రజలకు ఎన్నికల అప్పుడు ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతు రుణమాఫీలు యువతకు ఉపాధి కల్పిస్తూ మని తెలంగాణ బ్యాండు ఇమేజెస్ సాగిస్తున్న ప్రజారన్జిత పాలనకు ప్రజలందరూ అండగా నిలవాలని రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో ప్రజాస్వామ్య తెలంగాణ అందరి తెలంగాణ మారాలని మనమందరం ప్రజాస్వామ్య దినోత్సవం జరుపుకుందాం జై తెలంగాణఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాల్వ లింగస్వామి, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, దాసరి సాంబమూర్తి, బాబుమియా, సింహాచలం, దూళికట్ట సతీష్, మాల మధు, గడ్డం శేఖర్, దశరథం, గుండేటి శంకర్, గుంపుల తిరుపతి, గుమ్మడి రవి, పంజా శ్రీనివాస్, హనుమ సత్యనారాయణ, వజల్, సాహిద్, పత్తి రాజు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్సిపి పార్టీ కాంగ్రెస్ పార్టీని బాదానా చేయడం మానుకోవాలి



గోదావరిఖని టౌన్:(శుభోదయం న్యూస్ ):ఎన్సిపి నాయకులు హోల్డింగ్ ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్ పార్టీ ని బాదనం చేయడం ఎన్సిపి నాయకులకు నీచ రాజకీయాలు చేస్తుంది విడ్డూరంగా ఉన్నది హోల్డింగ్ ఫ్లెక్సీ విషయంలో ఎన్సీపీ నాయకులు హోల్డింగ్ ఫ్లెక్సీ యజమానులతో మాట్లాడుకోవాలి తప్ప కాంగ్రెస్ పార్టీనీబదనాం చేయడం చాలా సిగ్గుగా ఉన్నది కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం సరికాదు యజమాన్యంతోనే ఎన్సీపీ నాయకులు మాట్లాడుకోవాలి తప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడం అనింది తప్పకాంగ్రెస్ పార్టీ పై బురద జల్లడం చేతగాని తనం కాంగ్రెస్ పార్టీ ని పదనాం చేయడం పేపర్లో పేరు రావడానికి సొంత పేరు రావడానికి ఎన్సిపి నాయకులు చేయడం చాలా విడ్డూరంగా ఉన్నది హోల్డింగ్ విషయంలో యాజమాన్యంతో వారు మాట్లాడుకోవాలి తప్ప కాంగ్రెస్పై బురదండడం హినమయన చర్య యజమానియం ఎవరో అమౌంట్ ఎక్కువ ఇస్తే వాళ్లకు పెట్టడం జరుగుతుంది అంతే తప్ప కాంగ్రెస్ పార్టీ వాళ్లు బెదిరించడం కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడం అనింది తప్పకాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్పై పైఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారు ఇకపై ఇలాంటి ఎన్కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇలాంటి నీచ రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి శంకర్ ఎన్సిపి నాయకులను ఇలాంటి నీచ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీపై నిందలు వేసినా వేరేఫలితం కనిపిస్తుంది హెచ్చరించారు ఒక ప్రకటన తెలియజేయడం జరిగింది.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం

### మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్



రామగుండం:(శుభోదయం న్యూస్ ):డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహానికి రామగుండం నియోజకవర్గం లో పాలభిషేకం చేయడం జరిగింది..తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ఖండిస్తున్నాము.తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలి..తెలంగాణ సెంటిమెంట్ తో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి.కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయినా తరువాత మళ్లీ అదే స్థానం లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తాము.

## బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



రామగుండం: సెప్టెంబర్17, (శుభోదయం న్యూస్) స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ అధ్వర్యంలో మన దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు గవర్నమెంట్ హాస్పిటల్ లో జన్మదిన పురస్కరించుకుని మెటర్నెంటీ, పిల్లల, మరియు ఆర్థో వార్డ్ లో పేషెంట్ లకు పండ్ల పంపిణీ నిర్వహించడం అనంతరం వారు మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని ప్రధానిగా ఉండి నిరుపేదలకు ఎంతోమందికి ఎన్నో పథకాలు అందిస్తూ నిరుపేద గుండెల్లో శిరసాయిగా ఉన్న నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు మోదీ నాయకత్వం లో దేశం ప్రపంచం పుటలోనే 3 అవ స్థానం లో ఉంది అని ప్రజల సంక్షేమమమే దేయంగా అహ్రినిషలు పనిచేస్తున్నారని వారు చిరకాలం ఆయురారోగ్యంగా ఉండాలని ఆ దైవాన్ని ప్రతిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీనారాయణ పద్మ , శివరాం, సుధీర్ ,బూడిద రమేష్,కిషన్ రావు,సునీల్,శివ,సుధీర్,బీఎంఎస్ నాయకులు శ్యామ్,కుమారస్వామి, సతీష్,మేడిరాజు,రాజేంద్ర,రామ్మోహన్,సంపూర్ణ,అపర్ణ,పావని అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గోపాలకృష్ణయ్య నివాళులర్పించిన జనసేన నాయకులు




సత్తెనపల్లి,(శుభోదయం న్యూస్):పల్నాడు జిల్లా,సత్తెనపల్లి నియోజకవర్గం,సత్తెనపల్లి పట్టణంలోని వావిలాల ఘాటు వద్ద భారత స్వతంత్ర సమరయోధుడు, గాందేయవాది,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు,పద్మభూషణ్ పురస్కార గ్రహీత, కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి సందర్భంగా వావిలాల ఘాట్ వద్ద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, ఏడో వార్డు కౌన్సిలర్ రంగశెట్టి సుమన్.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, స్టేట్ ఎస్సీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకాపూర్ణ, సిసింద్రీ, జన సైనికులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ హ్యాకథాన్ని 2024



హైదరాబాద్,( శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని హాక్ఇట్ఆన్ టెక్నికల్ క్లబ్ ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 లో భాగంగా ఇంటర్నల్ హ్యాకథాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ పోటీలో 141 బృందాలు మరియు 846 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాస్తవ-ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడం మరియు సంచలనాత్మక పరిష్కారాలను అందించడంతో ఈ ఈవెంట్ ఆవిష్కరణ, సృజనాత్మకత మరియు సహకారానికి నిజమైన నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా కె సి చౌదరి, సురేందర్ రెడ్డి, కరుణ్కర్, వరం ముత్తైహ్, అరుణ్ సాయి మరియు పూర్వ విద్యార్థులు తనూజ్, శ్రవణ్, రాహుల్, వందన్, నిఖిల్, శ్రీవన్, రమణా రెడ్డి, మల్లికార్జున్, పి శ్రీకాంత్ విచ్చేసినందుకు ప్రతీక కృజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు మరియు ఐ మరియు ఐ సలహాదారులు ప్రొఫెసర్ ఉమాకాంత చౌదరి ప్రసంగించారు. 40 బృందాలు కళాశాల నుంచి నవంబర్ లో జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక చేశారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న రామకోటి రామరాజు

### భజనలలో, కీర్తనలతో గణపతుల నిమజ్జనం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ):వినాయక నిమజ్జనం మంగళవారం నాడు హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిమజ్జనం జరిగింది.ఈ నిమజ్జన కార్యక్రమంలో గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 రోజుల పాటు భక్తి, శ్రద్దలతో పూజించామని, చాలా మంది భక్తులు నామ సంకీర్తనలు, భజనలతో గణపతిని చిన్న, పెద్ద తేడా లేకుండా గంగమ్మ చెంతకు నిమజ్జనానికి తీసుకురావడం సంతోషకరం అన్నారు.

## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు




బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 17 :బాపట్ల పట్టణం బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ 2024 వరకు జరిగే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా బాపట్ల లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విధులలో పట్టణ,గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మండల కేంద్రాలల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, వీధులలో,రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్కులు,బీచ్ వద్ద వ్యర్థపదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు గారుమున్సిపల్ ఆఫీస్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



కర్నూలు (కల్చరల్), సెప్టెంబరు 17: భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలను నగరంలోని 46వ వార్డు అశోక్నగర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు నగరూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అశోక్ నగర్లోని ద్వారకామాయి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజాలు చేశారు.అనంతరం మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి భారీ కేక్ను కట్ చేశారు. ఈసందర్భంగా నగరూరు రాఘ వేంద్ర మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత ప్రధాన మం త్రులు బుల్లెట్ ప్రూఫ్ అద్దాల మధ్య స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిం చుకునే దుస్థితి ఉండేదని విమర్శించారు. నేడు నరేంద్ర మోదీ భారత ను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘన తను చాటి చెబుతున్నారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు లోకేశ్వరయ్య, వేల్పుల గోపాల్, బెస్త ఈరన్న, చిన్న ఉమన్న, కందుకూరి సూర్యకుమార్ పాల్గొన్నారు.

## దేశంలో మధ్యంతర ఎన్నికలు.. షా సంచలన ప్రకటన



దేశంలో జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్న క్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్న క్రమంలో అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ఈనెల 18న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు తొలి విడతగా పోలింగ్ జరగనుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల తరువాత మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఈ పరిస్థితుల్లో మరోమారు వన్ నేషన్-వన్ ఎలక్షన్ తెరమీదకు వచ్చింది. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనూ మోడీ జమిలి ఎన్నికలు నిర్వహించాలని అనుకున్నారు. కానీ.. అది సాధ్యపడలేదు. పార్టీల నుంచి వ్యతిరేకత రావడంతో వెనకడుగు వేయాల్సి వచ్చింది. అయితే.. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ టర్మ్ ఎన్నికలను జమిలీ పద్ధతిలోనే నిర్వహిస్తామని బీజేపీ తన మేనిఫెస్టోలోనూ చెప్పింది. ఎట్టకేలకు ఈ కమిటీ రిపోర్టు ఇవ్వడంతో.. కేంద్రం వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై ముందడుగు వేయబోతోంది. ఈ మేరకు బై ఎలక్షన్లు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తాజాగా అమిత్ షా వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను నిర్వహించబోతోంది. ఉన్నతస్థాయి కమిటీ సిఫారసుల మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఒకేసారి పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలంటూ ఇప్పటికే కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు ఉన్నతస్థాయి అధికార వర్గాలు తెలిపాయి. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్లారిటీ ఇచ్చారు. మోడీ ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జమిలీ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై కేంద్ర ప్రభుత్వంలోని కీలక నేత వ్యాఖ్యలు చేయడంపైయలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. మోడీ హ్యాట్రిక్ విజయం సాధించి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వంద రోజుల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు, అమలు చేసిన పథకాలపై వివరించారు. అదే క్రమంలో జమిలీ ఎన్నికలపై విలేకరుల అడిగిన ప్రశ్నకూ ఆయన సమాధానం ఇచ్చారు. జమిలీపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ నివేదిక అందించిందని.. సానుకూలంగా రిపోర్టు వచ్చిందని చెప్పారు. ఈ ప్రభుత్వంలోనే దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కానీ.. ఎప్పుడు ఎన్నికలకు వెళ్తామని మాత్రం ఆయన స్పష్టతనివ్వలేదు.

## చిన్నమ్మ కూడా చేతులెత్తేసినట్టేనా?



ఈ ఏడాది జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ, పార్లమెంటు ఎన్నికల్లోనూ పొత్తు పుణ్యమాని బీజేపీ జాక్ పాట్ కొట్టింది. 8 అసెంబ్లీ స్థానాలను గెలవడంతోపాటు 3 ఎంపీ స్థానాలను కూడా గెలుచుకుంది. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, శ్రీనివాసవర్మ, సీఎం రమేశ్ ఎంపీలుగా విజయం సాధించారు. వీరిలో సీఎం రమేశ్, పురందేశ్వరి కేంద్ర మంత్రి పదవులను ఆశించారు. అయితే విచిత్రంగా వీరిద్దరికి కాకుండా మొదటిసారి ఎంపీగా గెలిచిన శ్రీనివాసవర్మకు కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కింది. మరోవైపు మొదటి నుంచి బీజేపీలో ఉంటూ ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న సోము వీర్రాజు, మాధవ్, విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతలకు అసెంబ్లీ సీట్లూ దక్కలేదు..ఎంపీ సీట్లూ లభించలేదు. దీంతో వీరు పార్టీతో అంటీముట్టనట్టు ఉంటున్నారని చెబుతున్నారు. ఈ ప్రభావం తాజాగా పార్టీ సభ్యత్వ చేరికలపైన పడిందని టాక్ నడుస్తోంది. ఈ ఏడాది కనీసం లక్ష మందిని పార్టీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని బీజేపీ అధిష్టానం రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి ఆదేశాలు జారీ చేసిందని సమాచారం. దీంతో సభ్యత్వ రుసుం కింద రూ.200 పెట్టారు. పురందేశ్వరి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే పెద్దగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదని అంటున్నారు. దీనికి ముందే టీడీపీ, జనసేన పార్టీలు సభ్యత్వ కార్యక్రమాలను నిర్వహించాయి. వీటికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. టీడీపీ ఉచితంగానే సభ్యత్వాన్ని తీసుకునే అవకాశాల్ని కల్పించింది. మరోవైపు జనసేన రూ.500 రుసుం పెట్టింది. అయినప్పటికీ భారీగానే టీడీపీ, జనసేనల్లో సభ్యత్వాలు పెరిగాయి, కానీ బీజేపీ మాత్రం తమ పార్టీలో సభ్యులను చేర్చుకోవడంపై వెనుకబడిందని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ సభ్యత్వ నమోదు ఆశించినంతగా జరగలేదని తెలుస్తోంది. మొదటి నుంచి బీజేపీలో ఉంటూ కోర్ బీజేపీ నేతలుగా ఉన్నవారు పార్టీలో తమకు ప్రాధాన్యం దక్కడం లేదని, అంతా పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి కనుసన్నల్లోనే నడుస్తోందని చిన్నబుచ్చుకున్నట్టు చెబుతున్నారు.మొదటి నుంచి బీజేపీలో ఉన్న నేతలెవరూ పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి సారించలేదని, తమకు సంబంధం లేని వ్యవహారమని వదిలేశారని అందుకే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అంతగా విజయవంతం కాలేదని అంటున్నారు. ఇక వేరే పార్టీల్లో ఉండి బీజేపీలో చేరిన నేతలు అసలే ఈ కార్యక్రమాన్ని పట్టించుకోలేదని చెబుతున్నారు. పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సైతం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని తర్వాత వదిలేశారని అంటున్నారు. దీంతో బీజేపీ సభ్యత్వాలు ఆశించిన స్థాయిలో నమోదు కాలేదని టాక్ నడుస్తోంది.


## చంద్రబాబు సక్సెస్ ఫుల్ సీఎం కాదా ?




అమరావతి: దేశంలో అందరి కన్నా సీనియర్ పొలిటీషియన్ అని చెప్పుకునే చంద్రబాబు విషయంలో కొన్ని తమాషా అయిన విషయాలు ఉన్నాయి. ఆయన ఎపుడూ కంటిన్యూగా రెండు సార్లు గెలిచిన దాఖలాలు లేవు. ఒక ఎన్నికల్లో గెలిస్తే మరో ఎన్నికల్లో ఓటమి పాలు అవుతూ వచ్చారు. అందుకే బాబు మూడు దశాబ్దాల క్రితం సీఎం అయినా పద్నాలుగేళ్లు మాత్రమే సీఎం గా ఉన్నారు. ఈసారి ఆయన గెలిచారు. అలా ఈ టెర్మ్ పూర్తి అయితే రెండు దశాబ్దాల కాలం పాలించిన సీఎం గా తెలుగు నాట బాబు రికార్డుని క్రియేట్ చేయవచ్చు. ఇదిలా ఉంటే బాబు వరసగా ఎందుకు గెలవలేక పోతున్నారు అన్నది ఒక రాజకీయ చర్చగానే ఉంది. తెలుగు రాష్ట్రాలలోనే చూస్తే వైఎస్సార్ వరుసగా రెండు సార్లు సీఎం గా గెలిచారు. కేసీఆర్ కూడా రెండు సార్లు సీఎం వరసగానే అయ్యారు. ఇక దేశంలో చూస్తే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా వరసబెట్టి గెలుస్తూ వస్తున్నారు. ఆయన మూడు సార్లు సీఎం గా ఉన్నారు. బీహార్ లో చూస్తే నితీష్ కుమార్ వరసగా గెలుస్తూ ముఖ్యమంత్రి పీఠం మీద కంటిన్యూ గా ఉంటున్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా వరసగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సీఎం అనిపించుకున్నారు. యూపీ సీఎం ఆదిత్యనాథ్ యోగి యూపీ సీఎం గా వరసగా రెండు సార్లు గెలిచారు. ఈశాన్య రాష్ట్రాలలో చాలామంది రెండు కంటే ఎక్కువగానే వరసగా గెలిచిన చరిత్ర ఉంది. అదే విధంగా ఈ లిస్ట్ దేశంలో చదువుకుంటూ పోతే చాలా మంది ముఖ్యమంత్రులు వరసగా రెండు మూడు నాలుగు సార్లు గెలిచిన చరిత్ర కళ్ల ముందు కనిపిస్తుంది. అయితే చంద్రబాబు మాత్రం 1995లో డైరెక్ట్ గా సీఎం అయ్యారు. అంటే ఎన్టీఆర్ సాధించి పెట్టిన అధికారాన్ని ఆయన కేవలం ఎనిమిది నెలలలోనే మామ నుంచి అలా అందుకున్నారు అన్న మాట. ఇక చంద్రబాబు తానుగా ఎన్నికల సారథ్యం వహించి గెలిచినది 1999 ఎన్నికల్లో. అది కూడా వాజ్ పేయ్ కార్గిల్ వార్ తో వచ్చిన ఇమేజ్ తో అదే సమయంలో పొత్తులతోనే అని అంటారు ప్రత్యర్థులు. అలా బాబు తన ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాక 2004లో వచ్చిన ఎన్నికల్లో రెండోసారి గెలవలేక ఓటమిని చవి చూశారు. అంతే కాదు ఆయన 2009లోనూ మరోసారి ఓడారు. అంటే గెలుపు ఆటను వరసగా కంటిన్యూ చేయలేని బాబు ఓటమిని మాత్రం రెండు సార్లు కంటిన్యూ చేశారు అని అంటారు. ఇక 2014లో ఉమ్మడి ఏపీ రెండుగా విడిపోయాక మాత్రం చంద్రబాబు ఏపీకి తొలి సీఎం అయ్యారు. అయితే ఇది కూడా అప్పట్లో వచ్చిన నరేంద్ర మోడీ క్రేజ్, పవన్ కళ్యాణ్ సినీ చరిష్మా కలసి బాబుని గెలుపు తీరాలకు చేర్చాయని కూడా విశ్లేషణలు ఉన్నాయి. ఇక చంద్రబాబు తానుగా 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఓటమిని మూటగట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో టీడీపీకి కేవలం 23 సీట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేస్తున్నారు. ఇక 2024 ఎన్నికల్లో మరోసారి చంద్రబాబు నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ లతో పొత్తు పెట్టుకుని కూటమి కట్టి మరీ అధికారంలోకి వచ్చారు. దీంతో ఒక ఎన్నికల్లో గెలిచి మరో ఎన్నికలో ఓడిపోతూ వస్తున్న చంద్రబాబు ఎక్కడ సక్సెస్ ఫుల్ పొలిటీషియన్ అవుతారు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరో వైపు చూస్తే ఈసారి అయినా చంద్రబాబు తాను ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేస్తేనే 2029 ఎన్నికల్లో వరస విజయం లభిస్తుంది అని అంటున్నారు. ఆ విధంగా బాబు రెండోసారి వరసగా గెలవలేరు అన్న అపప్రథ పోతుంది అని అంటున్నారు. అలా కాదు అనుకుంటే బాబు మార్క్ పొలిటికల్ ట్రాక్ రికార్డు రిపీట్ అయినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. గతంతో పోలిస్తే ఇపుడు ఇంకా ఎక్కువగా సోషల్ మీడియా వాడకం పెరిగింది. దాంతో మాటలు చెప్పి జనాలను ఆకట్టుకోవడం అంత ఈజీ కాదు అని అంటున్నారు. ఇక ఏపీ ప్రజలవారు తమిళనాడు లెక్కన ఆలోచిస్తారు అని అంటున్నారు. ఏ పార్టీకి వరసగా రెండు తీరుని చూస్తే సార్లు ఇవ్వరు అని అంటున్నారు. అది 2014లోనే మొదలైంది అని అంటున్నారు. ఒక చాన్స్ ఇచ్చి మళ్లీ అయిదేళ్ళు పక్కన కూర్చోబెడతారు అని కూడా అంటున్నారు. ఇలా ఫుల్ మెచ్యూరిటీతో ఆంధ్రా జనాలు తీర్పును ఇస్తున్న నేపథ్యంలో చంద్రబాబు అయిదు కాదు పదేళ్ళు అధికారంలో ఉండాలీ అంటే తన రాజకీయ పంథాను పూర్తిగా మార్చుకోవాల్సిందే అని అంటున్నారు.

# ప్రాణాలు తీస్తున్న కాలుష్యం

- లంగ్ క్యాన్సర్కు అదీ కారణమే ధూమపానం అలవాటు లేని వారికీ సోకుతోంది
- పట్టణాలలో పరిస్థితి మరింత దారుణం
- యువతనూ వదలని భూతం




ధూమపాన ప్రియులకు లంగ్ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంటుందని పలు అధ్యయనాలు ఇప్పటికే హెచ్చరించాయి.

పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని, అది మరణానికి దారితీస్తుందని చెబుతున్నాయి. అయితే దేశంలో లంగ్ క్యాన్సర్తో బాధపడుతున్న వారిలో సుమారు యాభై శాతం మందికి పొగ తాగే అలవాటే లేదట. ప్రస్తుత కాలంలో కాలుష్యం కారణంగానే ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని నిపుణులు తేల్చేశారు.

న్యూఢిల్లీ: మన బంధువులో, స్నేహితులో సిగరెట్ వెలిగించగానే మనకు ఠక్కున గుర్తొచ్చేది లంగ్ క్యాన్సర్. 'సరదా సరదా సిగరెట్టు. ఇది దొరలు తాగు బల్ సిగరెట్టు' అంటూ వారు గుప్పుగుప్పుమని పొగ వదులుతూ పాడుతుంటే మనకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయి. ప్రాణాంతకమైన సిగరెట్లు తాగవద్దని, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని వారిని వేడుకుంటాము. సిగరెట్ ప్యాకెట్ పైన కూడా 'స్మోకింగ్ కిల్స్' అనే చిహ్నం కనిపిస్తుంది. ప్రజల చేత ధూమపానం అలవాటును మాన్పించడానికి ఇదో ప్రయత్నంగా చెప్పవచ్చు. అయితే పొగాకు వినియోగించనంత మాత్రాన ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకదా? అని ప్రశ్నిస్తే అదేం లేదన్న సమాధానం వస్తుంది. దేశంలో లంగ్ క్యాన్సర్తో బాధపడుతున్న 40-50 శాతం మంది రోగులకు ధూమపానం అలవాటే లేదని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇవీ కారణాలు

పొగాకు వినియోగంతో పాటు లంగ్ క్యాన్సర్కు కాలుష్యం కూడా కారణమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ధూమపానం అలవాటు లేని వారికి లంగ్ క్యాన్సర్ సోకడానికి వాయు కాలుష్యం ప్రధాన కారణమని చెబుతోంది. లాన్ సెట్లో ఇటీవల ప్రచురితమైన ఓ నివేదిక ప్రకారం పట్టణ ప్రాంతాలలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది. పని ప్రదేశంలో%ౌ% ముఖ్యంగా తలుపులు బిగించిన గదిలో పని చేసే వారిలో ఆస్బెస్టాస్, క్రోమియం, ఆర్సెనిక్, బొగ్గు ఉత్పత్తులు ఊపిరి తిత్తుల క్యాన్సర్కు కారణమవు తున్నాయని ఆ అధ్యయనం తెలిపింది. జన్యుపరమైన లక్షణాలు, హార్మోన్ల పరిస్థితి కూడా ధూమపానం అలవాటు లేని వారిలో లంగ్ క్యాన్సర్కు కారణమవుతున్నాయని ముంబయిలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ వనితా నోరోన్హా, డాక్టర్ కుమార్ ప్రభాష్ తెలిపారు.

తెలియకుండానే చంపేస్తుంది

అధ్యయన రచయితలలో ఒకరైన డాక్టర్ తరిణి పి సాహూ మాట్లాడుతూ ధూమపానం చేయని వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, కాలుష్యం కారణంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులు సోకుతాయని, ఈ వ్యాధులు ఉన్న వారికి లంగ్ క్యాన్సర్ సోకే అవకాశాలు అధికంగా ఉంటాయని చెప్పారు. తాము వంద మంది లంగ్ క్యాన్సర్ రోగులపై పరిశోధనలు జరిపా మని, వారిలో 30 శాతం మంది ధూమపానం చేయని వారేనని భువనేశ్వర్ లోని ఎయిమ్స్లో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ సౌరవ్ మిత్రా తెలిపారు. 'కాలుష్యం అనేది మనకు తెలియకుండానే చంపేస్తుంది. సిగరెట్లు, చుట్టలు, ఇతర పొగాకు ఉత్పత్తుల కారణంగా జరిగే అనర్థాలకు సంబంధించి మన వద్ద సమాచారం ఉంది. కానీ ప్రజలు రోజూ పీల్చే కాలుష్య వాయువు ల గురించి విస్తృత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. ఆ కాలుష్య వాయువులు నేరుగా లంగ్ క్యాన్సర్కు కారణమవుతాయా, అయితే ఎంత మేరకు అనే విషయాలను తెలుసుకోవాల్సి ఉంది' అని వివరించారు.

50-70 సంవత్సరాల వయసున్న వారిలో%ౌ

%1999లో దేశంలో లంగ్ క్యాన్సర్ రేటు ప్రతి లక్ష జనాభాకు 6.62 ఉంటే 2019 నాటికి అది 7.7కు పెరిగింది. మెట్రోపాలిటన్ నగరాలలో వచ్చే సంవత్సరం నాటికి కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని లాన్సెట్లో ప్రచురితమైన అధ్యయనం తెలిపింది. రాబోయే పది సంవత్సరా లలో పశ్చిమ దేశాలతో పోలిస్తే భారత్లో లంగ్ క్యాన్సర్ అనేక రెట్లు పెరుగుతుందని హెచ్చరించింది. లంగ్ క్యాన్సర్ను 50-70 సంవత్సరాల వయసున్న వారిలో ఎక్కువగా గుర్తిస్తున్నారు. మన దేశంలోని లంగ్ క్యాన్సర్ రోగులలో మూడింట రెండు వంతుల మంది పురుషులే. పురుషులలో 42.4 శాతం, మహిళలలో 14.2 శాతం మంది పొగాకును వినియోగిస్తున్నారు. పని ప్రదేశంలో గదుల లోపల పనిచేసే ప్రతి పది మంది పెద్దలలో ముగ్గురు పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు.

పెరుగుతున్న కేసులు.. మరణాలు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్-నేషనల్ క్యాన్సర్ ప్రోగ్రామ్ (ఐసీఎంఆర్- ఎన్సీఆర్పీ) ప్రకారం 2020లో మన దేశంలో 13.92 లక్షల క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. 2021లో 14.26 లక్షలు, 2022లో 14.97 లక్షల కేసులు వచ్చాయి. క్యాన్సర్ బారిన పడి 2020లో 7.7 లక్షలు, 2021లో 7.89 లక్షలు, 2022లో 8.08 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

యువతలో సైతం%ౌ

%సాధారణంగా వృద్ధులకు లంగ్ క్యాన్సర్ ఎక్కువగా సోకుతుంది. అరవై ఐదు సంవత్సరాల వయసు దాటిన వారిలో ఈ వ్యాధి బయటపడుతుంటుంది. అయితే 30, 40 సంవత్సరాల వయసున్న వారిలోనూ లంగ్ క్యాన్సర్ కేసులు పెరుగడం ఆందోళన కలిగిస్తోంది. లంగ్ క్యాన్సర్కు ధూమపానం ప్రధాన కారణం అయినప్పటికీ ప్రస్తుత కాలంలో కాలుష్యం కూడా దోహదపడు తోందని కటక్లోని ఆచార్య హరీష్ పీజీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రౌత్రారు తెలిపారు. ముందుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చునని, లేకుంటే అంతిమ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.

# సౌర విప్లవంలో సువర్ణ అధ్యాయం సృష్టిద్దాం

- అయోధ్య సహా 16 సౌర విద్యుత్ నగరాలు
- అంతర్జాతీయ పునర్వినియోగ ఇంధన సమావేశంలో ప్రధాని మోడీ




గాంధీనగర్: 21వ శతాబ్దపు చరిత్రను లిఖించే సమయంలో సోలార్ రంగంలో భారత్ సాధించబోయే విప్లవం స్వర్ణ అధ్యాయమవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. గాంధీనగర్లో గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్పో (ఆర్ఇ-ఇన్వెస్ట్ 2024) 4వ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు 140కోట్ల మంది భారతీయులు ప్రతిన బూనారన్నారు. దేశం సత్వర పురోగతిని సాధించేందుకై మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి వంద రోజుల్లో ప్రతి రంగాన్ని ఉపయోగించుకునేందుకు ప్రయత్నించామని చెప్పారు. రాబోయే వెయ్యి సంవత్సరాల్లో అభివృద్ధికి అవసరమైన పునాదిని వేసేందుకు భారత్ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అగ్ర స్థాయికి చేరడమొక్కటే లక్ష్యం కాదని, ఆ స్థాయిని నిలుపుకోవడం అన్నింటికంటే కీలకమని మోడీ వ్యాఖ్యానించారు. ఈ వంద రోజుల్లో మా ప్రాధాన్యతలేమిటి, పనిచేసే వేగం, స్థాయి ఏమిటో మీరు చూడగలరని అన్నారు. 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలవాలంటే కావాల్సిన ఇంధన అవసరాలు ఏమిటో తెలుసునని, అయితే స్వంతంగా చమురు, గ్యాస్ వనరులు లేనందున, ఇంధనపరంగా స్వతంత్రులం కానందున సౌర, పవన, అణు, జల విద్యుత్లను బలోపేతం చేసుకుని మన భవిష్యత్ను నిర్మించుకోవాలని నిర్ణయించినట్లు మోడీ చెప్పారు. హరిత భవితవ్యం, నెట్ జీరో అనే పదాలు మనకు సంబంధించినంతవరకు కేవలం ఫ్యాన్సీ పదాలు కావని, వాటిని సాధించేందుకు మనం కట్టుబడి వున్నామని చెప్పారు. సౌర విద్యుత్ నగరాలుగా అయోధ్యతో పాటూ మరో 16 నగరాలను అభివృద్ధిపరచాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. హరిత ఇంధన రంగంలో చాలా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. పేదలకు ఏడు లక్షల ఇండ్లు కట్టాలని నిర్ణయం తీసుకున్నామని, రెండో పదవీ కాలం ముగిసే సరికి నాలుగు కోట్ల ఇళు పూర్తయ్యాయని చెప్పారు. 500గిగావాట్ల పునర్వినియోగ ఇంధన లక్ష్యాన్ని సాధించేందుకు అనేక స్థాయిల్లో భారత్ కృషి చేస్తోందన్నారు. పీఎం సూర్య ముఫ్త్ బిజిలీ యోజన అనేది విశిష్టమైన పై కప్పు సౌర పథకమని చెప్పారు. ఇది పెట్టుకునేవారికి ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. ప్రతి ఇంటి పైకప్పు మీద సౌర ఫలకాల ఏర్పాటుకు సాయపడుతుందన్నారు.

# టీడీపీ కూటమిలో మధ్యంతర గుబులు !?



ఏపీలో అయిదేళ్ళ తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆ పార్టీతో జత కట్టి పవర్ షేర్ చేసుకున్న జనసేనలకు ఇపుడు బీజేపీ పేల్చిన మధ్యంతర బాంబు షాక్ ఇచ్చేదే అని అంటున్నారు. ఏపీలో అయిదేళ్ల పాటు నిండుగా అధికారంలో ఉంటామని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నెమ్మదిగా తన యాక్షన్ ప్లాన్ ని అమలు చేస్తోంది. టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూడా వాయిదా వేసుకుంటోంది. ఇంకా అయిదేళ్ల టైం ఉంటుంది అని ధీమా చేస్తోంది. అయితే కేంద్రంలో బీజేపీ పెద్దలు మాత్రం వడివడిగా మధ్యంతరం వైపుగా అడుగులు వేస్తున్నారు. కేంద్రంలోనూ బీజేపీలోనూ బలమైన నాయకుడిగా ఉన్న హోం మంత్రి అమిత్ షా మధ్యంతర ఎన్నికల మీద సంచలన ప్రకటన చేశాక అది ఖచ్చితంగా జరిగి తీరుతుంది అని అంటున్నారు. ఇక్కడ బీజేపీ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆలోచిస్తే జమిలి ఎన్నికలతో మధ్యంతరం తీసుకుని రావాలని బీజేపీ చూస్తోంది అంటున్నారు. నిజానికి బీజేపీకి జమిలి ఎన్నికలు అన్న కల ఈనాటిది కాదు, ఇప్పటికి పదేళ్ళ క్రితం నాటిది. అలా 2019లోనూ జమిలి అన్న మాట వినిపించింది. ఆ తరువాత 2024లో మరోసారి అదే మాట అన్నారు. కానీ అది అమలుకు నోచుకోలేదు. ఇపుడు మాత్రం కచ్చితంగా జరిపేట్లుగానే ఉంది. బీజేపీకి మూడవసారి అధికారం దక్కింది. ఆ పార్టీ అజెండాలో ఉన్న ఒక్కో అంశం నెమ్మదిగా అమలు చేసుకుంటూ వస్తున్న బీజేపీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అన్న దాన్ని కూడా కన్ ఫర్మ్ గా చేసి తీరుతుంది అని అంటున్నారు. దానికి కారణాలు అనేకం అని చెబుతున్నారు. లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీలకు ఎన్నికలు ఒకేసారి జరిగితే మోడీ ప్రభావం ఆయా రాష్ట్రాల మీద పడి బీజేపీకి లబ్ధి కలుగుతుంది. లేకపోతే అసెంబ్లీలలో ప్రాంతీయ పార్టీలకు ఇతర పార్టీలకు జనాలు మొగ్గు చూపుతారు అని అంటున్నారు. దానికి ఉదాహరణ కర్నాటక తెలంగాణలో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల మధ్య తేడాను చూడొచ్చు. అసెంబ్లీలో ఓడిన బీజేపీ పార్లమెంట్ లో మాత్రం ఎక్కువగా ఎంపీ సీట్లు గెలుచుకుంది. దాంతో పాటు ప్రాంతీయ పార్టీలను దెబ్బ తీసే వ్యూహం కూడా ఉంది అని అంటున్నారు. ఇంకో విషయం ఏంటి అంటే ఈసారి బీజేపీ పూర్తి మద్దతుతో కేంద్రంలో అధికారంలోకి రాలేదు. జేడీయూ టీడీపీల మద్దతుతో అయిదేళ్ళు నెట్టుకుని రావడం అంటే కష్ట సాధ్యమే అని అంటున్నారు. పైగా ఆ పార్టీల ఒత్తిళ్లకు తలొగ్గి పాలించడం కూడా బీజేపీకి అంతగా నచ్చదు అని అంటున్నారు. అందుకే ఇండియా కూటమి కూడా కేంద్రంలో బీజేపీ అయిదేళ్ళూ పాలించదు అని చెబుతూ వస్తోంది. అయితే మిత్రులు హ్యాండ్ ఇచ్చి ప్రభుత్వం పడిపోవడం కంటే తామే మధ్యంతర ఎన్నికలకు వెళ్ళడం ద్వారా మరోసారి ప్రజల తీర్పుని కోరి పూర్తి మద్దతుతో అధికారంలోకి రావాలన్నదే బీజేపీ మాస్టర్ ప్లాన్ అని అంటున్నారు. దాంతో బీజేపీకి కేంద్రంలో ఉన్న రాజకీయ అనివార్యతల రిత్యా మధ్యంతరానికి వెళ్ళడం ఖాయమని అంటున్నారు. దాంతో బీజేపీ కనుక మధ్యంతర ఎన్నికలకు వెళ్తే ఎపుడు ఆ ముహూర్తం అన్న చర్చ వస్తోంది. దేశంలో అసెంబ్లీ ఎన్నికలు అన్నీ కూడా 2026 దాకా వరసబెట్టి జరుగుతాయి. ఈ ఏడాది చివరిలో కొన్ని 2025లో బీహార్ వంటి చోట్ల 2026లో ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి చోట్ల అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. దాంతో యూపీ అసెంబ్లీ ఎన్నికలతోనే మధ్యంతరనికి కేంద్రం ముహూర్తంగా పెట్టుకుంటుంది అని అంటున్నారు. ఎందుకంటే యూపీలోనే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. అంటే 2026లో కేంద్రం ఎన్నికలకు వెళ్ళే చాన్స్ ఉందని ఒక ప్రచారం అయితే సాగుతోంది. అలా కనుక బీజేపీ ఎన్నికలకు వెళ్ళకపోతే ప్రభుత్వాన్ని మిత్రుల ఒత్తిడి నుంచి కాపాడుకోవడం కష్టం అవుతుంది అన్న చర్చ ఉంది. సో బీజేపీ మనసులో మాట అన్నది బయటకు వచ్చింది. మరి ఏపీ సంగతి ఏంటి అన్నదే ఇక్కడ మ్యాటర్. ఏపీలో రెండేళ్లలో మళ్లీ ఎన్నికలు అంటే అప్పటికి కూటమి ప్రభుత్వం సర్దుకుంటుందా అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు. హామీలు అన్నీ అమలు చేస్తే ఏమో కానీ అటు సంక్షేమం లేక ఇటు అభివృద్ధిని చూపించకపోతే మాత్రం ఏపీలో కూటమికి ఇబ్బందులు వస్తాయా అన్న చర్చ సాగుతోంది.